అమృతాంజనవారి
గ్రామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 64 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 5-6-1957 Reg. No. M.

గ్రామోద్యోగుల సమస్యలన్నింటిపై సమగ్ర

ఉద్యోగాలలో ఉన్నతి ఇచ్చేందుకుతగినపరీక్షలు

రూపొందించాలని రైల్వేమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 3: "భారతదేశంలోని రైల్వేశాఖలలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగాలలో ఉన్నతిని ఇవ్వడానికి వినియోగపడే పరీక్షలను రూపొందించాలి. అటువంటి పరీక్షలలో కృతార్థులయినవారందరినీ పై ఉద్యోగాలలోకి పంపించాలి. అట్లా పైకి పంపించే ఉద్యోగాలకు పరిమితి అనేది ఉండరాదు" అని రైల్వేలమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

వాలుగవతరగతి రైల్వే ఉద్యోగులకు ఉద్యోగాలలో ఉన్నతినిచ్చే సంఘం చర్చించేటప్పుడు ప్రారంభిస్తూ శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇట్లా అన్నారు. "ఈసంవత్సరంలోగా మీసిఫార్సులను పరిశీలించి అమలు జరపడానికి వీలుగా వీలైనంతి త్వరగా పని పూర్తిచేయవలసినదిగా ఈసంఘ సభ్యులను కోరుతున్నాను."

"వాలుగవతరగతి ఉద్యోగులు ఆతరగతిలోని పెద్దఉద్యోగాలలోకేకాక 8వ తరగతి ఉద్యోగాలలోకీ, ఆ తరువాతి రెండవతరగతి మొదటితరగతి ఉద్యోగాలలోకికూడా పోవడానికి వీలుగా ఉద్యోగులలో ఉన్నతిని ఇచ్చేపద్ధతిని రూపొందించేందుకూ మీసంఘం ప్రయత్నించాలి."

[redacted]

"ఉద్యోగాలలో ఉన్నతి ఇచ్చే అవకాశాన్ని కూడా మీరు తీయాలి. పరీక్షలవరుసలు ఈ శిక్షణ ఇచ్చే విధంగా ఉండాలి. అటువంటి శిక్షణ పొందినవారికే పరీక్షలకు హాజరుకాగలిగితే ఉద్యోగాలు అసలు కృతార్థులేకాక పోవచ్చు కదా?"

పెద్దసమస్య

"ఉద్యోగాలలో ఉన్నతిని ఇచ్చే అవకాశాలు ఇప్పటివేతనాల పద్ధతిలో లేదని నాకు తెలుసు. అది చాలా పెద్ద సమస్య. ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. సముచిత సమయంలో తగిన ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుంది."

అవకాశాలు చూపించాలి

[redacted] మండలి అధ్యక్షుడు శ్రీ పి. పి. [redacted] ఇట్లాచెప్పారు. "తక్కువ [redacted]లో చాలాకాలం అట్లాపడి[redacted]న పరిస్థితివల్ల ఉద్యోగులలో [redacted] ఎక్కువైంది. కనుక పై [redacted]కి పోయే అవకాశాలు [redacted] ఉద్యోగులకు చూపించడం [redacted]సమస్యకు పరయిన పరి[redacted]ది."

[redacted]లో దాదాపు 70 శేల[redacted]న్నారు. వాలుగవతరగతి ఉద్యోగు[redacted]కాళ్ళు చాలామంది నిరక్ష[redacted]రదువుకున్న చాలా తక్కువ [redacted]వీరు పైఉద్యోగాల [redacted]కోసం పోటీపడుతున్నారు. [redacted]పు క్షణాలు దెబ్బతిన్నవి. [redacted] సంవత్సరాలు [redacted]కాలమే పనిచేస్తారు. [redacted] ఎక్కువ [redacted] ఉద్యోగులలోకి [redacted]టుకున వాలుగవతరగతి [redacted]యాభై అరవై [redacted]ల వేతనం [redacted]చ్చే ఉద్యోగులలోకి [redacted]డం సాధ్యపడుతుంది. అందువల్ల ఈ వేతనాల పద్ధతి ఈ ఉద్యోగులకు నిష్ప్రయోజనకరమవుతుంది. [redacted]

[redacted]రైల్వేశాఖ వాలుగవతరగతి ఉద్యోగులకు ఉద్యోగాలలో ఉన్నతి ఇచ్చే అవకాశాలను రూపొందించేందుకు సంఘాన్ని నియమించి సంఘపనివారి రైల్వే ప్రతినిధులు సదస్సు ప్రకటిస్తూ ప్రసంగించారు.

ఈ సంఘాన్ని నియమించి పని పట్టిన రైల్వేపనివారి సంఘం అధ్యక్షులు కుమారి [redacted] తో సంతోషం ప్రకటించారు. "పనివారి సమస్యల పట్ల శ్రద్ధచూపిస్తున్నందుకూ వారికి సంబంధించిన సమస్యలను నిష్పాక్షికంగా పరిశీలిస్తున్నందుకూ రైల్వే మంత్రికి కృతజ్ఞత చెబుతున్నాను. వాలుగవతరగతి పనివారి అభ్యున్నతికి ఇప్పుడు అవకాశాలు అంతగా లేవు. ఈ పరిస్థితిని సరిచేయడం అవసరం" అని కూడా ఆమె అన్నారు.

ధైర్యంగా ఈ సంఘాన్ని నియమించినందుకు రైల్వేశాఖ మంత్రిని జాతీయ రైల్వే పనివారి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ. పి. కర్మ అభినందించారు. "ఈ సంఘం చేయవలసిన పనినిబట్టే— రైల్వేపనివారి స్థితిగతులను బాగు[redacted]ంత్రి శ్రద్ధవహిస్తున్నారని [redacted]ధి. [redacted]సుగుతున్న కోరికను మంత్రి [redacted]స్తున్నాను. ప్రభుత్వో[redacted] సంబంధించిన సమస్య[redacted] అయినా పనివారి [redacted]డా అయినా [redacted]రు." అని కూడా [redacted] చెప్పారు.

సంఘాన్ని నియమిస్తున్నట్లు రెవెన్యూ మంత్రి ప్రకటన

'నివేదిక అందినతర్వాతనే ప్రభుత్వం ఒకనిర్ణయానికి రాగలదు'

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, జూన్ 4: "గ్రామోద్యోగులకు సంబంధించిన సమస్యలన్నింటినీ పరిశీలించేందుకు ఒక విచారణ సంఘాన్ని ప్రభుత్వం నియమిస్తుంది ఈ విచారణ సంఘంలో ఆంధ్ర ప్రాంతంనుంచి కనీసం ఇద్దరూ, తెలంగాణా ప్రాంతం నుంచి ఒకరిద్దరూ గ్రామోద్యోగుల ప్రతినిధులుంటారు. విచారణ సంఘం నివేదిక అందిన తరువాతనే గ్రామోద్యోగుల సమస్య విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయమైనా చేస్తుంది." అని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ కళా వెంకటరావు పత్రికల ప్రతినిధులకు నిన్న చెప్పారు.

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల గ్రామోద్యోగుల సంఘాల ప్రతినిధులు 15 గురు నిన్న సాయంకాలం రెవెన్యూ మంత్రి శ్రీ వెంకటరావును కలుసుకుని ఒక విజ్ఞప్తిని సమర్పించారు. ఆంధ్ర ప్రాంత గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎమ్. వెంకటస్వామి, ఉపాధ్యక్షులు శ్రీ భోగరాజు రామమోహనరావు, కార్యదర్శి శ్రీ వి. వి. రత్నం, రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడూ రాయబారవర్గంలో ఉన్నారు.

నెలకు రు 60 జీతం

గ్రామ కంసాలులు మరియు సబులకు నెలకు కనీసం రు 60 జీతం, గ్రామనాకరులకు నెలకు రు 30 జీతం ఇప్పించవలసినదిగా మంత్రికి రాయబారవర్గం విన్నవించింది. ప్రస్తుతం కరణాలకు నెలకు రు 33, మునసబులకు నెలకు రు 20, నాకర్లకు నెలకు రు. 18 ఇస్తున్నారు.

తాత్కాలిక సహాయం

విచారణసంఘం నివేదిక అందేవరకూ కొన్ని నెలలు కొనసాగుతుంది. కనుక ఈలోగా గ్రామాధికారులకు తాత్కాలిక సహాయం ఇవ్వవలసినదిగా రాయబారవర్గం కోరగా ఈనెల 9 న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆ సంగతి నిర్ణయిస్తామని రెవెన్యూమంత్రి చెప్పారట.

చాలా సమస్యలున్నవి

గ్రామోద్యోగుల ప్రతినిధుల తో సమాలోచనలు జరిపిన తరువాతి పత్రికల ప్రతినిధులతో రెవెన్యూమంత్రి శ్రీ వెంకటరావు ఇట్లా చెప్పారు: "వేతనాలను ఏకీకృత చేయడం ఒక్కటే గ్రామోద్యోగుల సమస్య కాదు. ఇంకా చాలా సమస్యలున్నవి. అన్ని సమస్యలనూ సమగ్రంగా పరిశీలించేందుకే ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గ్రామపరిస్థితులకు సంబంధించిన సమస్యలన్నింటినీ విచారించిన తరువాతే, విచారణ సంఘం సమర్పించే నివేదికపై ప్రభుత్వం ఏదయినా నిర్ణయం చేయడం జరుగుతుంది. విచారణ సంఘంలో ఎంతమంది సభ్యులుండేదీ ఇప్పుడు చెప్పలేను. గ్రామోద్యోగుల తరఫున నలుగురి పేర్లను సూచించవలసినదిగా రాయబార వర్గాన్ని కోరాను. వారిలోంచి ఇద్దరిని విచారణ సంఘ సభ్యులుగా తీసుకోవచ్చు. మంత్రివర్గం ఇష్టపడితే నలుగురినీ విచారణ సంఘ సభ్యులుగా తీసుకోవచ్చు. తెలంగాణానుంచి కూడా ఒక రిద్దరు గ్రామోద్యోగుల ప్రతినిధులను తీసుకుంటాము."

తొందరపడ్డారు సలహా

"విచారణ పూర్తి అయ్యేలోగా తొందరపడి ఎటువంటి చర్యలకూ దిగవద్దని వారికి చెప్పాను. రాయలసీమ

(2 వ పుట చూడుడు)

మూడునగరాల్లో ధాన్యాల సరఫరా

సహకారసంస్థద్వారా జరపాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 3: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ యీ మూడు పెద్దనగరాలలో, విదేశాలనుండి దిగుమతి అయిన ఆహారధాన్యాలను న్యాయంగా కట్టుదిట్టంగా సరఫరా చేసేందుకుగాను, మచ్చుకు ఒక సహకార విక్రయసంస్థను యేర్పాటుచేయాలని జాతీయ సహకార అభివృద్ధి గిడ్డంగుల నిర్వహణమండలి నిశ్చయించింది. ఇందుకు ఒకపథకాన్ని తయారుచేస్తుంది.

కేంద్ర ఆహార వ్యవసాయశాఖ అధికారులతోను, సహకార సంఘాల రిజిస్ట్రార్లతోనూ, సంప్రదించియీపథకం వివరాలను తెల్పుతారు: ఈ విక్రయ సంస్థ జమాఖర్చు లెక్కలను తనిఖీ చేయడానికి సంస్థ సమర్థంగా పనిచేసేట్లు చూడడానికి అవసరమైన యేర్పాటు చేస్తారనికూడా తెలుస్తున్నది.

ఈమండలి సమావేశం కేంద్ర సహకారశాఖమంత్రి డా॥ పంజాబ్‌రావు అధ్యక్షతన జరిగింది. కేంద్ర ఆహారవ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ధాపార్, రిజర్వుబ్యాంకు డిప్యూటీగవర్నరు శ్రీ బి. వెంకటప్పయ్య ప్రొ. డి. జి. కార్వే, ప్రొ. దాంత్వాలా శ్రీ ఆర్. కె. పాటిల్, శ్రీ పి. ఎస్. రాజగోపాలనాయుడు హాజరైనారు.

ఆహార ధాన్యాలకు [redacted] క్రమబద్ధమైన పంపిణీకి ఏ[redacted]

బ్రిటిష్ వనిత కాక్స్ హత్యానేరం

నేరస్థులను పట్టించిన రైల్వే ఉద్యోగికి బహుమతి

విజయవాడ, జూన్ 3: 1954 సంవత్సరం అగస్టు 21 వ తేదీన కలకత్తా నుంచి మద్రాసు వస్తున్న మెయిలులో కాక్స్ అనే బ్రిటిష్ వనితను హత్య చేసి యలమంచిలి రైలు స్టేషనులో ప్లాట్ ఫారానికి అవతలవైపున దిగి పారిపోజూచిన ఇద్దరు నేరస్థులను పోలీసులకు పట్టించిన అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ (యలమంచిలి) శ్రీ పి. వెంకటేశ్వర్లుకు ఎక్షీణరైల్వే విజయవాడ విభాగ మానేజరు ఇండెంటెంట్ శ్రీ ఎం. ఎస్. మూర్తి రజతపాత్ర బహూకరించారు.

నేరస్థులను పట్టించటంలో శ్రీ వెంకటేశ్వర్లు చూపిన తెలివి తేటలను, శౌర్యతాపరిజ్ఞానాన్ని ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు ఈ రజతపాత్రను బహూకరించింది.

నిహతురాలు కుమారి కాక్స్(బ్రిటిష్ వనిత) తూర్పు పాకిస్తాన్‌లోని ఒక ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. ప్రమాదం సంభవించిన రోజున ఆమె కలకత్తానుంచి మద్రాసు వస్తున్న మెయిలులో రెండవ తరగతి పెట్టెలో ప్రయాణంచేసింది. శ్రీ వెంకటేశ్వర్లు అప్పుడు యలమంచిలి రైలు స్టేషనులో అసిస్టెంట్ స్టేషన్ మాస్టరుగా పనిచేస్తున్నారు. హత్యానంతరం నేరస్థులు స్టేషనులో ప్లాట్ ఫారానికి అవతలివైపున దిగి గ్రామంలోకి దారి తీస్తుండగా ఆయన వారిని అనుమానించి, పోలీసులకు తెలియజేశారు. పోలీసులు ఆయన తెల్పిన ఆచూకీలను బట్టి వారిని వెతికిపట్టుకున్నారు. తరువాత శ్రీ వెంకటేశ్వర్లు నేరస్థులను కీర్తించారు. సెషన్స్‌కోర్టు వారిద్దరికీ యావజ్జీవ ఖైదు విధించింది.

ప్రభుత్వ బహుమతిని శ్రీ వెంకటేశ్వర్లుకు అందచేస్తూ శ్రీ ఎం. ఎస్. మూర్తి ఆయనను అభినందించారు.

సూత్రప్రాయంగా జాతీ[redacted] అభివృద్ధి మండలి అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 3: ఆహారధాన్యాలకు కనీస ధరలు నిర్ణయించడం అవసరమని, యీ ధాన్యాల పంపిణీకూడా క్రమబద్ధం చేయాలని, జాతీయ అభివృద్ధి మండలి సూత్రప్రాయంగా అంగీకరించింది.

ఈ కనీసధరలను యేవిధంగా నిర్ణయించాలి; దేశమంతటికి వర్తించేట్లు ఒకేధర నిర్ణయించాలా లేక యే ప్రాంతం పరిస్థితినిబట్టి ఆ ప్రాంతానికి ధర నిర్ణయించాలా?, నిర్ణయించిన కనీసపు ధరను యేవిధంగా అమలులో పెట్టాలి. ఈ మొదలైన వివరాలను రేపు వివిధరాష్ట్రాల ప్రతినిధులు కేంద్ర ఆహారశాఖ ఉద్యోగులు ప్లానింగు కమీషన్ సభ్యులు సమావేశమై తేల్చుతారని తెలుస్తున్నది.

ఆహారధాన్యాల పంపిణీని యేవిధంగా క్రమబద్ధం చేయాలో యింకా ఆ వివరాలు తేలలేదు. చౌకడుకాణాలలో, ధాన్యం కొనుగోలుకు ఫలానా కుటుంబం అని గుర్తుపట్టే కార్డులు యిచ్చే పద్ధతి బాగుంటుందని, యిందువల్ల ఆహారధాన్యాల దొంగ వ్యాపారానికి అవకాశం ఉండదని, యించు మించు అందరూ ఒప్పుకొన్నట్లు తెలిసింది.

పరిస్థితి బాగుండలేదు

దేశంలో ఆహారపరిస్థితి యేమంత బాగుండలేదని, అందరూ అభిప్రాయపడ్డారు. బీహారు, పశ్చిమబెంగాలు, కేరళ ప్రభుత్వాలు, ఆఖరికి పంటపుష్కలంగా పండే ఆంధ్ర కూడా, ఆహారపరిస్థితి గడ్డుగా ఉన్నట్లు చెప్పాయి. ఒక్క పంజాబు మాత్రం, ఇతర రాష్ట్రాలకు బియ్యము గోధుమ అమ్మేస్థితిలో ఉన్నట్లు చెప్పింది.

ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి కేరళ, విశేషంగా ఆహారధాన్యాలు కొనివేసి, ఆ రాష్ట్రాలలో ధాన్యాలకు కరవేర్పడేట్లు చేస్తున్నదని, కాబట్టి కేరళకు యితరరాష్ట్రాల నుండి ధాన్యాలు వెళ్ళకుండా బందుచేయాలని దక్షిణాది రాష్ట్రాలవారు సూచించారు. కేంద్రం గనుక తమకు కావలసినంతగా ధాన్యం సరఫరా చేస్తామని హామీయిస్తే యిలా బంధుచేసేవా తవకేమీ అభ్యంతరం లేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చెప్పారట.

వెనుకటిలా మళ్ళీ ఆహారధాన్యాలపై కంట్రోలు పెడితే ఎలా ఉంటుంది, అని ప్రఖ్యాత ఆర్థికశాస్త్రవేత్త డా॥ వి. కె. ఆర్. వి. రావు సూచించగా దానిపై కొంతతర్కవివాదం జరిగింది. కంట్రోల్‌కు ఎవరూ ఒప్పుకోలేదు. కంట్రోలు అవసరంలేకుండానే పరిస్థితి సెనుగోర్కగలదనిదాదాపు అందరు ముఖ్యమంత్రులు అన్నారట.

లెక్కల సేకరణ

దేశంలో సాగైన భూమి ఎంత, ఆభూమిలో వచ్చే ఫలసాయం ఎంత-వీటికి సంబంధించి లెక్కల వివరాలను, సేకరించే పద్ధతిలో సేకరించడానికి సంఘటితమైన యేర్పాటు ఒకటి ఉండాలని, కేంద్ర గణాంక వ్యవస్థతోనూ, ఆహార శాఖతోనూ, కలసి, ప్రతిరాష్ట్రము యీ వివరాల సేకరణ కృషిలో పాల్గొనవలసిన, జాతీయాభివృద్ధి మండలి నిశ్చయించింది.

రెండుసార్లు జరుపుతే మండలి సమావేశం, యినాక ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన ప్రారంభమైంది. ఒరిస్సా, జమ్మూ కాశ్మీర్ మినహా, మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ యీ సమావేశానికి హాజరైనారు. ఇటీవలికి సమావేశంలో, ఎక్కువసేపు దేశంలో ఆర్థిక పరిస్థితి గురించి చర్చించారు. ఉపయోగకరమైన సూచనలు పాకిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థులకు పునరావాస సమస్యను గూర్చి చర్చించారు.

కేంద్ర ఆహారమంత్రి సలహా

ఆహారపరిస్థితిపై చర్చ సందర్భంలో కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ మంత్రి శ్రీ అతుల్ ప్రసాద్ కైరు మాట్లాడుతూ ప్రస్తుతం ధాన్యపు నిల్వలు బాగా పెరుగుతూ ఉండడం ఆనందం జరగాల్సిన పని అని, పేదలకు కనీస స్థితి స్థాయిలో [redacted] క్షేత్రాల యేర్పాటు, ప్రాథమికంగా అభ్యర్థమయ్యే ఎరువులను అధికం [redacted]యాలని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సలహా యిచ్చారు.

సాలీనా 30 లక్షల టన్నులు ఎక్కువ కావాలి

ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాలలో ఆహార సమస్యలను [redacted] తర్వాత, ప్లానింగు కమీషన్ [redacted]తుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి మాట్లాడుతూ, జనాభా పెరగడంవల్ల, ఆహార వినిమయ ప్రభావం కూడా ఎక్కువ గావడంవల్ల, ఉత్పత్తి రాపారిశ్రామికరణ [redacted] అవసరాలను కూడా గమనించి, పోలీసు కనీసం 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను అధికంగా ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఉత్పత్తి కార్యక్రమాన్ని త్వరగా చేయడ మెలాగో వివరిస్తూ ప్లానింగు కమీషన్ త్వరలో అన్ని రాష్ట్రాలకు విడివిడిగా వ్రాస్తుందని కూడా శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు.

ప్రొఫెసర్ మహాలనోబిస్ వ్యవసాయ పంటల లెక్కల సేకరణలో లోపాలను వివరించారు.

యే ప్రాంతాలలో యే పంటలు [redacted]పేశారు, యెంత ఫలసాయం లభిస్తుంది, వీటికి సంబంధించి పరిపూర్ణ లెక్కలను సేకరించడం గురించి, వివిధ రాష్ట్రాల ఉద్యోగులు, కేంద్ర గణాంక వ్యవస్థత్వరలో సంప్రదింపులుజరపాలని జాతీయాభివృద్ధి మండలినిశ్చయించింది.

విక్రయ సౌకర్యాలకు సహకార సంఘాలు

చర్చలను ముగింపు చేస్తూ ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, కనీస ధరల నిర్ణయించి వాటిని అమలు జరపాలన్నా, ఇందుకు సహకార సంఘాలు-ముఖ్యంగా మార్కెటింగ్ సహకార సంఘాలు ఎంతో అవసరమని, అవి అతి ప్రధానమైన పాత్ర నిర్వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏ కారణం వల్లనైనా ఎప్పుడైనా ఇతర దేశాలనుండి తగినంత ఆహారం దిగుమతి కాకపోయినా, నిలవలేకంతా బాగా ఆహార పరిస్థితిని చక్కదిద్దుకోవాలని, అంతేగాని దేశం అయోమయస్థితి సెనుగోర్కరాదని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

రాష్ట్రాలకు కేంద్ర సహాయం

రెండవ పంచవర్ష ప్రణాళికకు చలువ [redacted]ంచిన 57-58 సంవత్సరపు కార్యక్రమాలకు కేంద్రం రాష్ట్రాలకిచ్చే సహాయం గురించి కూడా జాతీయ అభివృద్ధి మండలిలో చర్చ జరిగింది. పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్, రాష్ట్రప్రభుత్వాలు తమ తమ బడ్జెట్లను కూడ సమర్పించకముందే కేంద్రం నుండి తమకు ఎంత సహాయం వస్తుందో తెలియేట్లుగా ఉండాలని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం యీ సంవత్సరారంభంలో వివిధ రాష్ట్రాలను [redacted]ంచి తీసుకుంటేసి, వాటిలో [redacted]కరణల పద్ధతిని దృష్టిలో [redacted] సహాయం చేస్తుందని [redacted] శ్రీ టి. టి. కృష్ణమా[redacted] యిచ్చారు.

వృత్తి విద్యలో శిక్షణకు జాతీయమండలి ఏర్పాటు

శిక్షణలో ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడానికి

న్యూఢిల్లీ, జూన్ 3: కార్మిక వృత్తి సౌకర్యాల శాఖ మంత్రి, ఆయన లేకపోతే ఆ శాఖల ఉపమంత్రి అధ్యక్షుడుగా యాభైనలుగురు సభ్యులతో జాతీయ వృత్తి విద్యా శిక్షణ మండలిని భారత ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

వృత్తివిద్యలలో ఇవ్వవలసినశిక్షణలు అనుసరించడం గల విధానాన్ని రూపొందించేసందర్భంలో ప్రభుత్వానికి ఈ మండలి సలహా లిస్తుంది. దేశమంతటిలోనూ ప్రాముఖ్యంవహించే వృత్తి శిక్షణ సౌకర్యాలను ఈ మండలి సమన్వయం చేయిస్తుంది. శిక్షణలు నేర్పవలసిన పాఠ్యాంశాలను నిర్ణయించి, ఏయేవృత్తులనుఏపద్ధతిలో నేర్పవలసినదీ, ఎంతెంత నేర్పవలసినదీ, ఏయేనిదర్శనాలు ఎంతెంత పాలు నేర్పవలసినదీ మండలి నిర్ణయిస్తుంది. ఇంజనీరింగు, భవనాల నిర్మాణం,వ స్త్రపరిశ్రమ, చర్మకారపరిశ్రమలవంటి వాటిలో దేశమంతటా చలామణీ అయ్యే ధృవపత్రాలను మండలి ఇస్తుంది.

దేశమంతటికీ వినియోగపడే వృత్తుల సంగతి సందర్భాలను పరిశీలించి స్థూల పథకాలనుఇచ్చే సమస్య పరిశీలనకు శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షుడుగా ఏర్పాటుచేసిన సంఘం చేసిన సిఫారసు ప్రకారం ఇప్పుడు ఈ మండలి భారతిప్రభుత్వం ఏర్పాటుచేసింది.

కేంద్ర మంత్రులూ, సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శులూ రాష్ట్రాల నుంచి ఒక్కొక్క ప్రతినిధీ, ఇతర రాష్ట్రాలనుంచి అయిదుగురు ప్రతినిధులూ, యజమానులూ పనివారల సంఘాల ప్రతినిధులు అయిదుగురూ, అభిజ్ఞులూంతో సాంకేతిక విద్యానుంచి ప్రతినిధి ఒకరుకూడా ఈ మండలిలో సభ్యులు.

ఆంధ్రప్రదేశ్‌కు "కుటుంబ నియంత్రణ మండలి"

ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 3: మదరాసు రాష్ట్రంలో మాదిరి "కుటుంబ నియంత్రణ మండలిని" ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటుచేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వానికి వైద్యశాఖ డైరెక్టరు మేజరు కె. ఎస్. రావు సూచించారు.

ఈమధ్యనే ప్రభుత్వం ఆమోదించి కుటుంబ నియంత్రణ మండలిని ఏర్పాటు చేస్తే, రెండవ పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశించిన కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు జరిపే పని జరుగుతుందని పత్రికల ప్రతినిధులకు మేజరు కె. ఎస్. రావు చెప్పారు.

రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్ర ప్రాంతంలో 68 కుటుంబ నియంత్రణ క్లినిక్ కేంద్రాలనూ, తెలంగాణాప్రాంతంలో ఎనిమిది కేంద్రాలనూ ఏర్పాటుచేయాలని సంకల్పించారు.

డా॥ రాజేంద్రప్రసాద్ మనుమరాలి పెండ్లి

పాట్నా, జూన్ 3: మనుమరాలి వివాహానికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ యీనాడు ఢిల్లీనుంచి యిక్కడికి వచ్చారు. వైద్యేస్వేచ్ఛకర్తు రామమంత్రులు ఉపమంత్రులు కొందరు ప్రముఖులు స్వాగతమిచ్చారు.

జూన్ 10 వరకు డా॥ ప్రసాద్ యిక్కడ ఉంటారు.

"శాస్త్రీయ సంగీతానికి చెరుపుచేయరాదు"

డాక్టరు రాజమన్నార్ హెచ్చరిక

బెంగుళూరు, జూన్ 3: ఇప్పటికంటే ఎక్కువమంది నేర్చుకోవాలనే ఉద్దేశంతో శాస్త్రీయ సంగీత పాటవానికి చెరుపు తీసుకురావడం అసమంజసమూ ప్రమాదకరమూ అని మదరాసు రాష్ట్రప్రధానన్యాయమూర్తి డాక్టరు పి. వి. రాజమన్నార్ హెచ్చరించారు.

సంగీత స్నాతకోత్సవోపన్యాసంలో డా॥ రాజమన్నార్ ఇంకా ఇట్లా చెప్పారు: "శాస్త్రీయ సంగీతాన్ని ఇప్పటికంటే సులభం చేయడం సమంజసం కాదు. సినిమాలవంటివాటికి లలిత సంగీతం వ్రాసేవారు శాస్త్రీయ సంగీతం కొంత నేర్చుకోవడం వాంఛనీయమే కాక అవసరమూ అవుతుందని నా అభిప్రాయం. లేకపోతే మన సంగీతశాస్త్ర ప్రత్యేకత అనేదేమీ లేకుండాపోయే ప్రమాదమే ఉన్నదని గమనించాలి."

"అక్కడా ఇక్కడా విన్న రెండో రకం విదేశీసంగీతాన్ని అనుకరించే బదులు మన జానపద గీతాలను ఆధునిక సంగీతాన్ని తయారుచేసేవారు పరిశీలించడం అవసరం. ఇట్లా విదేశీ సంగీతాన్ని అనుకరిస్తే ఏదేదో సంక్లిష్టమార్పులు అవాలవల్ల పుట్టుకొచ్చినట్లు పైకి కనిపిస్తవేగాని, వ్యక్తికిఅవసరమైన ప్రయోజనం సిద్ధించనే సిద్ధించదు. ఏదో సిద్ధాంతంగా నేను ఇట్లా ప్రతిపాదించడం లేదు. తెలుగులో జానపద గేయాలను ఆధారంగా చేసుకుని గొప్ప గొప్ప పాటలను వ్రాసిన విశ్వకవి రవీంద్రునకు ఇందుకు ఉదాహరణ. శాస్త్రీయ సంగీతం నుంచి జానపద సంగీతమే దేనికి భిన్నమైనదని భావించడం పొరపాటు. ఏ కొద్దిపాటి కైనా ప్రాతిపదిక ఒకటే. ఆ మాటకువస్తే జానపద సంగీతంనుంచే శాస్త్రీయ సంగీతం రూపొందిందేమో కూడా."

"జనబాహుళ్యమంతా అభిమానించేంతగా శాస్త్రీయ సంగీతం ప్రజల అభిమానం పొందడం సాధ్యమూ కోరదగు-అవసరమూ లేదు."

"మానవవ్యక్తిత్వం అనేది పూర్తిగా వారి తేలిక్కప్పు లయప్రధానమైన లలిత సంగీతం-అనే తేలిక తేలికపాటలపే నమూనాలు ప్రజలలో ఎక్కువమందికి ఎక్కువ అభిమానం ఉంటుందనుకుంటాను. అయితే ప్రజలలో విద్య ఎక్కువైనకొద్దీ ఉత్తమ సంగీతంనుంచి ఆనందానుభూతి పొందడానికి మేధాశక్తికి సంబంధించిన క్రిమ చేయగలవారు ఎక్కువవుతారు."

పథకం అస్వీకృతి పరిచించిన మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ్ వడియార్ బహాదూర్ ఇట్లా అన్నారు: "సంగీతం అనేది దైవాంశ సంబంధమైనదని అంగీకరిస్తే కొంతమేరకు భావంతో దానిని మనం పరిశీలించాలి. సంయమనమనేదేమీ అవసరం లేకుండా సంచారియాలు అనుభూతి పట్లనే ఆనందాన్ని అనుభవించినట్లయితే సంగీతమంతా బలహీనం అవుతుంది. ఇప్పటికే సాధనలలో సంగీతం ఒకటని నా అభిప్రాయం. అందుకనే శాస్త్రీయ సంగీతంతో సంగీతాన్ని మేళవించాలని."

రాష్ట్రాలకు కేంద్ర సహాయం

కేంద్ర ఆహారమంత్రి సలహా

[redacted]

[redacted]

...న్న
...ర బ్
...చ్ఛిన్న
...రాజ్యాలు
...విడిపోయిన
...నిజంను ప్రతి
...కాకు కూడా
...ప శ్చి మా సి
...కూటాలుగా
...ప్యూహము
...కమ్యూనిజము
...దము చేయు
...గ్దాద్ కూటమిలో
...కపల్ల, ఈవిభజన
...న్నది. అ మె రి కా
...ర్థిక, సైనిక సహాయ
...పొందగోరు అ ర బ్
...జ్యాలు బాగ్దాద్ కూటమిలో
చేరక తప్పని పరిస్థితి ఏర్పడినది.

ప్రస్తుతము క రా చీ లో జరుగుతూవున్న బా గ్దా ద్ కూటమి రాజ్యాల సమా వేశాల్లో సైప్రస్ మొదలు కా శ్మీ రు వరకూ అన్ని స మ స్య లూ చర్చకువస్తున్నట్లు కన్పిస్తున్నది. ఈ చర్చల ధోరణివల్ల ఒక్క విషయం వెల్లడి అవుతున్నది. ఇందులో చేరిన రాజ్యాలకు ఒకేలక్ష్యం లేదు. కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించడానికే ఈ రాజ్యాలు బాగ్దాద్ కూటమిలో చేరలేదు. ఆకార్యక్రమం క్రింద అమెరికా ఇతర దేశాలుచేసే సహాయాన్ని ఏ దేశానికి ఆ దేశం స్వప్రయోజనాన్ని సా ధిం చ డా ని కే వినియోగించుకుంటున్నది. పాకిస్తాన్ ప్రతి సమావేశంలోనూ కాశ్మీర్ సమస్యను ప్రస్తావించడంవల్లనూ, పా కి స్తాన్ విధానాన్ని ఇ రా క్ సమర్థిస్తూ వుండడం వల్లనూ బాగ్దాద్ కూటమిలో చే రి న రా జ్యా ల అసలు ల క్ష్యం ఏ మి టో స్పష్టమాతూనే వున్నది. పశ్చిమాసియాలో అమెరికా అనుసరిస్తున్న కొత్త విధానంవల్ల ప్రచ్ఛన్నయుద్ధ రంగం విస్తృతమైంది. బ్రిటన్ ఫ్రాన్సులు వైదొలగడంలో సామంత రాజ్యాల స్థితినుంచి విముక్తమైన అరబ్ దేశాలు తిరిగి అమెరికాకు సామంత రాజ్యాలుగా మా రి పో యే ప్రమాదం ఏర్పడింది.

...రతము)
...ళు అష్టమి
...రం

...ు కూటమిలో అమెరికా ప్రవేశం

బాగ్దాద్ కూటమికి చెందిన సైనిక సంఘములో అమెరికా చేరిక లాంఛనంగా ఈవారము కరాచీలో జరిగినా, ఆకూటమి నెలకొన్ననాటినుంచీ అమెరికా, కూటమిలోని అయిదు రాజ్యాలలోనూ చాలా సన్నిహితమైన సంబంధాలను పెట్టుకునే వుంటున్నది. బాగ్దాద్ కూటమిలోని అయిదు రాజ్యాల్లో ఏరాజ్యం దురాక్రమణకు గురియైనా, ఆ దురాక్రమణను ప్రతిఘటించడంలో అమెరికా ఆదేశానికి పూర్తిగా సహాయపడగలదని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరు ఇదివరకే హామీ ఇచ్చారు. ఇటీవల పశ్చిమాసియాలో అశాంతి ప్రజ్వరిల్లినప్పుడు, సోవియట్ రష్యా ఆప్రాంతంలో ప్రవేశించే ప్రమాదం గోచరించగా, అమెరికా బాగ్దాద్ కూటమికి చెందిన సైనిక సంఘంలో చేరగలదని శ్రీ ఐసెన్‌హోవరు స్పష్టంగా ప్రకటించారు.

అమెరికా చేరికవల్ల పరిస్థితులలో జరిగేమార్పు ఏమీలేదు. అమెరికా ప్రోత్సాహంతోనే బాగ్దాద్ కూటమి ఏర్పడింది. అప్పట్నుంచీ అమెరికా, కూటమిలో చేరకపోయినా ఆ ప్రాంతానికి సంబంధించిన అన్ని వ్యవహారాల్లోనూ ప్రత్యేకశ్రద్ధ పుచ్చుకుంటూనే వున్నది. సూయజ్ సంఘటనలు ఫలితంగా బాగ్దాద్ కూటమిలోనూ, పశ్చిమాసియాలోనూ బ్రిటన్ పలుకుబడి పూర్తిగా దెబ్బతిని పోయింది. అప్పటివరకూ పశ్చిమాసియాలో బ్రిటన్, ఫ్రాన్సులు "నిర్వర్తిస్తున్న బాధ్యతలను" అ మె రి కా నిర్వర్తింప దలచినది. అందుకు ఒకప్రత్యేక పథకాన్ని తయారుచేసింది. పశ్చిమాసియా రాజ్యాలను ఆ పథకానికి ఒప్పించడానికి శ్రీ ఐసెన్‌హోవరు ఎంతో ప్రయత్నించారు. ఆ ప్రయత్నాలు అంతగా ఫలించలేదు. అరబ్ రాజ్యాల ఐకమత్యాన్ని భగ్నంచేయడానికి మాత్రం ఐసెన్‌హోవరు పథకం ఉపయోగపడింది. అ ర బ్ రాజ్యాల్లో నెలకొన్న అభిప్రాయభేదాలను ఉపయోగించుకొని ఈజిప్టును, ఈజిప్టులో సహకరిస్తున్న ఇతర అరబ్ రాజ్యాలను వేరుచేసి, పశ్చిమరాజ్యాలకు అనుకూలంగావున్న కొత్త [illegible] మాసియాను సృష్టించాలని [illegible] ప్రయత్నిస్తున్నది.

[illegible]సియాలో కమ్యూ[illegible]పించడానికి వీలు[illegible]లనే ఉద్దేశంతో [illegible]

సమితిప్రణాళికసమీక్ష 1959 దాకా వాయిదా

భారతదేశప్రభృతిదేశాల సూచనకు ఆమోదం

న్యూయార్కు, జూన్ 3: సమితి ప్రణాళికను సమీక్ష చెయ్యడానికి 1959 దాకా ఆలోచించడం తగదని, అందుకుగాను జరపదలచుకుంటున్న ప్రపంచ మహాసభను ఆ 1959 దా కా వాయిదా వేయ్యాలని భారతదేశం మొదలైన దేశాలు చేసిన సూచనను సమితి ఆమోదించింది.

సమితి తొలూసు 81 దేశాల సంఘం నేడు సమావేశమై, నేడు ఈ విషయాన్ని గూర్చి ఆలోచించింది. ఈ వాయిదా తీర్మానాన్ని ఆమోదించింది. అప్పటిలోగా ప్రపంచ పరిస్థితులు కొంతవరకు బాగుపడతాయని అప్పుడు అటువంటిపథ జరగడం బాగుంటుందని వివిధ దేశాల ప్రతినిధులు భావించారు.

1959 లో జరిగే, సమితి 14 వ సమావేశానికి; అటువంటి ప్రపంచ సభను పిల్చడాన్ని గూర్చి సిఫార్సులు చెయ్యడం మాత్రం తగునని భారతదేశం, కెనడా, బర్మాలు, మరి ఇంకో 7 దేశాలు కలిసి తెచ్చిన ఈ తీర్మానం చెబుతోంది.

ముందు ఈ సభకు సోవియట్ రష్యా రావని చెప్పివేసింది. సమితి ప్రణాళికను మార్చాలన్న ఏ ప్రయత్నాన్నీ తాను మార్చింపనని, అందుకు జరిగే ఏర్పాట్లతో తాను ఎటువంటి సంబంధాన్నిగాని, పెట్టుకోనని చెప్పివేసింది. తక్కిన కమ్యూనిస్టు దేశాలు గూడా అట్లాగే చేశాయి. కాని ఆ అనంతరం, విషయం, ఇట్లా తేలుతుందని తెలిసి రష్యా, సభకు వచ్చింది. తక్కిన కమ్యూనిస్టు దేశాలు గూడా వచ్చాయి.

శ్రీ కృష్ణమీనన్ ప్రసంగం

నేటి ఈ సభలో శ్రీ కృష్ణమీనన్ ఈ 10 రాజ్యాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రపంచ పరిస్థితులనుబట్టి, సమితి ప్రణాళికలో, మార్పుల సంగతి ఆలోచించాలని, పరిస్థితి అందుకు అనుకూలంగా వున్నదీ, లేనిదీ చూచుకోవాలని, అట్లాచూచుకుంటూ వ్యవహరించకపోతే, అసలుకే మోసంజరుగుతుందని హెచ్చరించారు. "1956 లో బ్రిటిష్ ప్రతినిధి, సమితిలో 2/3 వంతులమంది, భద్రతాసంఘంలో శాశ్వత సభ్యులు ఆమోదిస్తేనే గాని, ప్ర ణా ళి క ను మార్చేందుకు వీలులేదు అన్నారు. ఆ భావంతోనే ఏకీభవిస్తూ, ఇంకోమాట గూడా చెప్పదలచుకున్నాను. ఈ వ్యవహారం బ్రిటిష్ ప్రతినిధి అన్నంత తేలిగ్గా తేలేదికాదు. అది ఇంకాలో తైవ వ్యవహారం. భద్రతామండలి శాశ్వత సభ్యులలో ఏకీభావం విషయమై కష్టాలు వున్నాయన్న భావాన్ని బల్లడించడమే పరికాదు. అందులో న్యాయం లేదు. ఎందుచేతనంటే ఇది అంతర్జాతీయ తైవ సమస్య" అని చెప్పారు.

ప్రపంచ భావాన్ని ప్రతిబింబిస్తుందా?

ఇప్పుడు మనం ఏమినిర్ణయం చేసినా అది ప్రపంచ భావానికి ప్రతిబింబాయంగా వుండాలని, కాని ఇప్పుడు వున్న సమితి, ప్రపంచం అంతకు ప్రాతినిధ్యం వున్నదనడానికి వీలు కన్పించడం లేదని గూడా శ్రీమీనన్ చెప్పారు. ఈ సందర్భంలో ఆయన చైనా "ఇక్కడలేని లోపాన్ని" గూర్చి క్లుప్తంగా మాట్లాడి, ఇంతకన్నా ఇప్పుడు నేనుచెప్పగల్గింది లేదు, అన్నారు 1955 లో చేసిన తీర్మానంలో "శుభమైన ముహూర్తం" అని "అనుకూలమైన సమయం" అని మాటలువున్నాయి. ఇప్పుడు ఇదిశుభముహూర్తముగా కన్పించదు; కాలము అనుకూలంగాలేదు. అందువల్ల, ప్రణాళిక సమీక్షు, ఇప్పుడు తగదు అని విశదంచేశారు.

బ్రిటిష్ ప్రతినిధి సర్ పీయర్సన్ డిక్సన్ గూడా, భారత ప్రతినిధి భావంతో ఏకీభవించారు.

ప్రభుత్వ ఖర్చుల పరిశీలక సంఘం

22 మంది పార్లమెంటు సభ్యుల ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 3: ప్రభుత్వ ఖర్చుల పరిశీలక సంఘానికి (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ) 15 మంది లోక్ సభ సభ్యులు, 7 గురురాజ్యసభ సభ్యులు ఎన్నికైనారు. వీరు 1957 జూన్ నుంచి 1958 ఏప్రిల్ 30 వరకు యిందులో సభ్యులుగా ఉంటారని, పార్లమెంటు భవనం నుంచి యినాళ అధికార ప్రకటన వెలువడింది.

ఈ సంఘానికి ఎన్నికైన లోక్ సభ సభ్యు: శ్రీయుతులు టి. ఎన్. సింగ్, ఎస్. జి. రంగా, రాధేలాల్ వ్యాస, ఎ. కె. గోపాలన్, ఎస్. ఆర్. ఎం. స్వామి ఉపేంద్రబాఫ్ బర్మన్, కె. ఎం. మహమ్మద్ ఇమాం, హెచ్. సి. దాసప్ప, శ్రీమతి తారకేశ్వరినాయ్, శ్రీ ప్రభాత్ కార్, జైపాల్ సింగ్, ఎస్. శివరాజ్ విజయరామరాజు, నిహారర్ చంద్ర లస్కార్. రాజ్యసభ సభ్యులు: శ్రీమతి పుష్పలతాదాస్. పి. టి. లీవా, ఆర్. ఎం. దేశముఖ్ ధాగామిశ్రా, ఎం. గోవిందరెడ్డి, జస్వంతిసింగ్, కె. వి. కె. వల్లభరావు.

హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలు

లోకసభకు తొలి కాంగ్రెసు విజయం

సిమ్లా, జూన్ 3: లోక్ సభకు, హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో తొలివిజయం కాంగ్రెస్ కే లభించింది. లోక్ సభలో, యీరాష్ట్రానికి వాటాగల స్థానాలున్నవి. ఇందులో ఒకస్థానం ఫలితం ఇవాళ ప్రకటించారు.

కాంగ్రెసు అభ్యర్థి రాజాలోకేంద్ర సింగ్ నుండి నిలోబాక పరగంనుంచి 24 870 ఓట్లు అధిక్యతతో గెలుపొందారు.

ప్రాంతీయ మండలికి యింతవరకు 16 స్థానాల ఫలితాలు తెలిశాయి. ఇందులో 10 కాంగ్రెసుకు, అస్వతంత్రులకు లభించాయి.

పోలింగ్ మార్చి 24 వ ప్రారంభమైంది. జూన్ 7 వ తేదీనో పూర్తి అవుతుంది.

గ్రామోద్యోగుల సమస్యల పరిశీలన

(1 వ పేజీ తరువాయి)

ప్రాంతంలో: గ్రామోద్యోగులు రాజీనామాలు ఇస్తున్నట్టు పత్రికలలో వార్తలు వస్తున్నవి. వారు ఇటువంటి పనులు చేస్తూంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. వాళ్ళని తాత్కాలికంగా ఉద్యోగాలనుంచి తొలగించవలసి వస్తుంది. మీ గ్రామాధికారులను కొంతకాలం అదుపులో ఉంచండి అని వారికి చెప్పాను. జీతాలను ఎక్కువ చేయవలసివచ్చినా వారు అడుగుతున్నకోరికను మంత్రివర్గానికి తెలియచేస్తానన్నాను. రాజీనామాలూ, పహాయ నిరాకరణ వంటి చెడిపనులను కోరికలతో చేర్చవద్దని వారికి చెప్పాను."

మాట ఇచ్చాను

"జమాబందివిషయంలోనూ, లెఖ్ఖల మార్పు విషయంలోనూ అధికారులకు స్పష్టమైన ఉత్తరువులు ఇస్తానని గ్రామోద్యోగుల రాయబారులకు నేను మాట ఇచ్చాను. గ్రామోద్యోగుల ప్రతినిధులు ఒకరిద్దరు రెవన్యూబోర్డు మొదటిసభ్యుణ్ణి కలుసుకొని అన్ని విషయాలూ మాట్లాడుకోవలసినదిగాకూడా వారికి చెప్పాను."

లోగడ ఇచ్చిన సౌకర్యాలు

"ప్రయాణ ఖర్చులూ, గ్రామోద్యోగుల పిల్లల విద్యా, వైద్య సౌకర్యాలవంటి కొన్ని సౌకర్యాలను కిందటి సంవత్సరం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ అవి అమలులోకి రాలేదు. అన్నిచోట్లా అవన్నీ తక్షణం అమలులోకి వచ్చే ఏర్పాటు చేస్తానని కూడా నేను మాట ఇచ్చాను."

తెళ్ళులూ, పారమల పరభళా పంగతికూడా విచారణ సంఘం భరిస్తుందా అని అడుగగా గ్రామ పరిపాలనకు సంబంధించిన అన్ని అంశాలను విచారణసంఘం క్షుణ్ణంగా పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు. విచారణసంఘం నివేదిక ఎప్పటికి పూర్తిఅయ్యేదీ చెప్పలేనన్నారు, సాధ్యమైనంత త్వరలో విచారణ పూర్తి అవుతుంది అని మాత్రం శ్రీ వెంకటరావు చెప్పారు.

గ్రామోద్యోగుల వైఖరి

తాత్కాలికంగా జీతాన్ని ఎక్కువ చేయడానికి ప్రభుత్వం అంగీకరించకపోతే విచారణ సంఘంలో చేరడానికి నిరాకరిస్తారా అని అడుగగా ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. వెంకటస్వామి ఇట్లా చెప్పారు: "ఆ సంగతి ఇప్పుడేమీ చెప్పలేను. అటువంటి పరిస్థితులలో విచారణ సంఘంలో చేరకూడదనే సంఘసభ్యులలో ఎక్కువమంది అభిప్రాయపడుతున్నట్టు కనిపిస్తుంది. ఏది ఏమైనా 9 వ తేదీ తిరువాతి సర్వసభ్య సమావేశం జరిపి ఆ సంగతి తేల్చుకోవాలి."

"వంశపారంపర్య వృత్తి లభించే హక్కును మీరు వదులుకుంటేనే మీ జీతాలను ఎక్కువ చేయడమనేది జరుగుతుంది" అని ప్రభుత్వం అంటే మీరు ఏమిచెబుతారని అడుగగా శ్రీ వెంకటస్వామి ఇట్లా అన్నారు: "వాన్ గార్డెడ్ ఉద్యోగులకు ప్రభుత్వం అధనంగా రు 6 కరువుభత్యం ఇచ్చింది. చెలవుల సౌకర్యాలు వారికి చాలా ఉన్నవి. వాటన్నింటినీ వదులుకోవలసిందిగా వాన్ గార్డెడ్ ఉద్యోగులను ప్రభుత్వం అడగడంలేదు. వంశపారంపర్యా వృత్తి లభించే హక్కు ఒక్కటే ఇప్పుడు మాకు మిలిగింది. జీతాలను ఎక్కువచేస్తాం, ఆ హక్కును వదులుకోండి—అనడం సమంజసంకాదు."

విచారణసంఘంలో ఇద్దరు శాసన సభ్యులూ, ఇద్దరు ముగ్గురు అధికారులూ, ముగ్గురు బలుగురు గ్రామోద్యోగుల ప్రతినిధులూ ఉంటారని అనుకొంటున్నామని శ్రీ వెంకటస్వామి చెప్పారు.

వానపల్లిలో సహకార గ్రామీణబాంకు ప్రారంభం

ముంగండ, మే 31: కొత్తపేట తాలూకా వానపల్లి గ్రామంలో ఈ రోజున సహకార గ్రామీణబాంకుకు శ్రీ నుడూరి అచ్యుతరామచంద్ర మూర్తి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగినసభకు శ్రీ బులుసు గంగారాయుడు అధ్యక్షతవహించారు.

పుష్కరాలకు ఏర్పాట్లు

గుంటూరు జిల్లా అధికారులకు మంత్రి నరసింగరావు హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 4: కృష్ణాపుష్కరాలలో యాత్రికులు కేవు దాలడానికి తగు ఏర్పాట్లు చేయవలసినదనిన్ని తగినన్ని పడవలు ఏర్పాట్లు చేయవలసినదనిన్ని యాత్రికులపట్ల నిర్దీతమైన రుసుము వసూలుచేసేటట్లు చూడడానికి తగిన కట్టుదిట్టం చేయమని రాష్ట్రప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ జి. వి. నరసింగరావు ఈరోజున స్థానికాధికారులను హెచ్చరించారు.

గుంటూరుజిల్లా కృష్ణాపుష్కర సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ఎట్టి ప్రమాదము సంభవించకుండా చూడడానికి తగుజాగ్రత్తలతీసికొనవలసినదనిమంత్రి అధికారులకు సూచించారు. పుష్కరం ఘట్టాలవద్ద పారిశుద్ధ్యం కొపాడడానికి తగు ఏర్పాట్లుచేయమని ఆయన ఆరోగ్య శాఖాధికారిని కోరారు.

పుష్కరసంఘ కార్య దర్శి, జిల్లా ఆరోగ్యశాఖాధికారి అయిన డాక్టర్ వీరాస్వామి వివిధశాఖల అధికారులు పుష్కరాలకుచేసిన ఏర్పాట్లు వివరించారు. పోలీసు బందోబస్తూ ఏర్పాట్లు గురించి జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. వి. రాజేశ్వర్ నివేదించారు.

పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి అధికారులతో కలసి గుంటూరుజిల్లాలో ప్రధానమైన నీరాసగరం, అమరావతి పుష్కర కేంద్రాలు దర్శించారు.

అమరావతివద్ద అమరేశ్వరాలయానికి తూర్పుదిశగా స్నానాలరేవు ఏర్పాటు చేస్తున్నట్లు, ఇసుకతో మెట్లు కట్టుతున్నట్లు ఆధికారులు మంత్రికి చెప్పారు. పదిగర్భంలో నీరు నిలువచేసి చెరువు నిర్మించి, కొళాయిల ద్వారా నీరు సరఫరా చేయడానికి కూడా ఏర్పాటు చేస్తున్నారు.

అమరేశ్వరాలయంలో ధర్మకర్తలు శ్రీ రామకృష్ణయ్య, డాక్టరు ప్రసాదరావు మంత్రికి స్వాగతంఇచ్చి, దేవాలయమర్యాదలు కలిపారు. శ్రీ నరసింగరావు దేవాలయంలో పూజలు చేశారు.

ఈఏడాది లోగడకన్న అధికంగా యాత్రికులు రావచ్చునని, ఆ కారణం చేత స్నానాలఘట్టంవద్ద ప్రత్యేక మైన ఏర్పాట్లుచేయాలని శాసనసభ్యుడు శ్రీ వాలిలాల గోపాలకృష్ణయ్య మంత్రిని అభ్యర్థించారు.

సీతానగరంలో ఏర్పాట్లు

సీతానగరంలో తాత్కాలికంగా విద్యుచ్ఛక్తి సరఫరాచేయడానికి మంచి నీరు సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు అధికారులు మంత్రికి తెలియపరిచారు. స్నానాలఘట్టం వద్ద కరకట్టకాల పూడికలుకూడావిర్మిస్తున్నారు.

పుష్కరాలకు వచ్చే యాత్రికులకు గ్రామీణజిల్లాకు సంబంధించినంత వరకు పంచాయితీకరమైన ఏర్పాటు జరుగుతున్నదని మంత్రి చెప్పారు. రేవు దాటింపు ఏర్పాట్లు గురించి తాను త్వరలో నే తగు ఉత్తర్వులు జారీ చేయగలనని కూడా ఆయన అన్నారు. ఈ సందర్భంలో శ్రీ నరసింగరావు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్, భారత స్కౌట్సు, గైడ్సు కమిషనర్ తోను సంప్రదింపులు జరుపుతామని చెప్పారు.

సీతానగరం, అమరావతి కేంద్రాలకు తగినంతమంది స్కౌట్సును, గైడ్సును పంపడానికి ఏర్పాటుచేసినట్లు పుష్కర సంఘ సభ్యుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యం మంత్రికి నివేదించారు.

ఇదివరకు మంజూరు చేసిన నిధులు పరిపోవని, పుష్కరాల ఏర్పాట్లకుగాను గుంటూరుజిల్లాకు మరి 10,000 రూపాయలు మంజూరు చేయమని ఆర్థిక శాఖామంత్రిని అభ్యర్థించగలనని శ్రీ నరసింగరావు చెప్పారు.

తరువాత శ్రీ నరసింగరావు పురాతత్త్వశాఖ ప్రదర్శనాలయం, జిల్లాకేంద్ర గ్రంథాలయం దర్శించారు.

బొంబాయి రేవులో నౌకల రద్దీ

సూయజ్‌లో రవాణా మొదలైన ఫలితం

బొంబాయి, జూన్ 4: బొంబాయి రేవులో రెండువారాలబట్టి నౌకలరద్దీ చాలా ఎక్కువగా ఉంది.

సూయజ్ కాల్వలో రాకపోకలు తిరిగి ప్రారంభమవడంవల్ల. బిరోపా దేశాలనుంచి, అమెరికానుంచి, బొంబాయిరేవుకు నౌకలురావడం ఎక్కువైందనీ, అన్నిదేశాలనుంచీ నౌకలు ఒక్కసారి రావడం రద్దీకి ఒక కారణమని నౌకావర్గాల వారంటున్నారు.

ఆహారధాన్యాలున్న నౌకలు సహా 19 నౌకలు రేవులు దూరంగా సముద్రంలో లంగరువేసుకొని ఉన్నాయి. వారంరోజులుగా రేవులో పరుకు దింపడానికి 'క్యూ'లో మూడిరి కొచ్చుకొని ఉన్నాయి.

ఆహార నౌకలలో కొన్నింటిని కాండ్లారేవుకు మళిపితే యిక్కడి రద్దీ తగ్గుతుందని బొంబాయి రేవుపాలకులు చేసిన సూచనకు భారత ప్రభుత్వం యిప్పుడు పరిశీలిస్తున్నది.

అణుయుద్ధం రాదు

మార్షల్ టిటో విశ్వాసం

బెల్గ్రేడ్, జూన్ 3: అగ్రరాజ్యాలు ఎంతగా ప్రయత్నాలు చేస్తున్నా, అణుయుద్ధం రాదనే తమకు నట్టేనమ్మకం ఉన్నట్లు, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో చెప్పారు.

అగ్రరాజ్యాలు పోటాపోటీలుపడి ఆయుధాలు ఉత్పత్తిచేస్తుంటే, యుగోస్లావియా చేయలేక పోతున్నదని గాని, యుగోస్లావియాకు అణుబాంబులేదని గాని, మనస్తాపం చెందవలసిన పనిలేదని టిటో అన్నారు.

యూనిడోనియా యుగోస్లావియా ఆధీనంలో పెనెకవిందు ఇళలో మాట్లాడుతూ, తమ దేశాలలో ప్రజలకు, విశ్వమానవజాతికి శాంతి కలిగించే సాయం కలవారూ, అణుయుద్ధాన్ని ప్రారంభించ కలిగేంత తెలివితక్కువవారు, మూర్ఖులు అవుతారని అనుకోను అన్నారు.

'అణుయుద్ధంవల్ల ప్రపంచం నాశనమైపోతుంది. ఈ అణుబాంబును మొదట్లో ప్రయోగించేవారు బతికి బయటపడతారనే నమ్మకం నాకులేదు. కనుక అణుయుద్ధం వస్తుందని నేనను కోను' అని వివరించారు.

ఈజిప్టు స్టర్లింగ్ నిల్వలు

కొంత విడుదలకు బ్రిటన్ సమ్మతి

లండన్: జూన్ 8 ఈమధ్య రోజులో బ్రిటిష్ ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధుల మధ్య ఆర్థిక విషయాలపై జరిగిన చర్చల సందర్భంలో, లండన్‌లో ప్రస్తుతం స్థంభించివేసి ఈజిప్టు స్టర్లింగ్ నిల్వలను కొంతమటుకు విడుదల చేయడానికి బ్రిటన్ సమ్మతించింది. ఈవిషయం యిక్కడ అధికవర్గానికి చెందిన ఒకరు యివాళ చెప్పారు.

1956 జూలై 26 వ పూర్వం (సూయజ్ సు ఆరోజున ఈజిప్టు జాతీయం చేసింది) ఈజిప్టు బ్రిటన్‌లోని వ్యాపార సంస్థలతో చేసుకొని ఉన్న ఒప్పందాలను పరిష్కరించుకొనేందుకు వీలుగా స్టర్లింగ్ నిల్వలలో కొంత విడుదల చేయడమాతుంది అని ఈయన వివరించారు.

రోం సర్వులు భగ్నంకాలేదని, ఉభయపక్షాల ప్రతినిధులు తమతమ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపడానికి వీలుగా చర్చలు వాయిదా పడ్డాయని ఈయన చెప్పారు.

ట్రెజరీపత్రాలు [redacted]

తపాలా సేవిం[redacted] ఖాతా[redacted]

న్యూఢిల్లీ, [redacted] వుంది. [redacted] జూన్ 10 ఏట్ల ట్రెజరీ [redacted] కొనుక్కొంటుంటే, ప్రతి[redacted] రము, 15 ఏళ్ల యూనిట్ [redacted] కొనుక్కొంటే [redacted] వడ్డీలభించే పదుపాయం ప్రభుత్వం కల్పించింది. ఈ వడ్డీడబ్బును, వారి వారి పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకు ఖాతాలలో జమకడతారు.

ఈరకమైన సేవింగ్స్ ఖాతాకల వారు తాము యీ సర్టిఫికెట్లు కొనే టప్పుడుగాని లేదా ఆతర్వాతగాని రిజర్వుబ్యాంకుకు దరఖాస్తు పెట్టుకొన్నట్లయితే, వడ్డీడబ్బు వారి ఖాతాలలో జమకడతారు" అని తంతితపాలా శాఖ డైరక్టర్ జనరల్ కార్యాలయం ఇవాళ ప్రకటించింది.

హైదరాబాదులో శీత జ్వరం

ఇంతవరకూ 6 గురికి

హైదరాబాదు, జూన్ 4: చలిత భీమసంధ్య సుమాస్తాలు శ్రీ కోదండ రామయ్య, జోషఫ్‌గారలకు "శీత జ్వరం" వచ్చింది. అంటువ్యాధుల చికిత్సాలయంలో వారిద్దరినీ నిన్న చేర్చారు. వారు పనిచేస్తున్న ప్రాంతం మంతటిలోనూ క్రిమినివారణ మందులను పురపాలకసంఘ ఆరోగ్యశాఖ ఉద్యోగులు చల్లారు. ఇతర కట్టుదిట్టాలు జరిగినవి.

హైదరాబాదులో మురికి పేటల బాగుకు రోడ్లకు ధనసహాయం

5 ఏళ్లకు 1029 వేలు గ్రాంటుగా మంజూరు

హైదరాబాదు, జూన్ 4 ఈ సంవత్సరంనుండి (1957-58) వచ్చే బడ్జెట్టు మొత్తం 10 లక్షల 29 వేలు గ్రాంటుగా ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ డబ్బులో 5 లక్షల 29 వేలు వీధులు, సందులు తారు లేదా సిమెంటు చేయడానికి ఖర్చుచేయాలని మిగతా 5 లక్షలలో, మురికి పేటలు బాగు చేయాలని ప్రభుత్వం పరతు పెట్టింది.

భారత ప్రభుత్వంనుంచి ఋణసంపాలోను, సహాయంగాను వచ్చే డబ్బు గాకుండా, యింత మొత్తాన్ని నగరపాలక సంఘం, తరు రాబడినుంచి యీ పనులకు ఖర్చు పెట్టాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

'ఆంధ్ర' ఉద్యోగులకే ఉద్యోగాలలో ఉన్నతి

హైదరాబాదు ప్రాంత ఉద్యోగుల ఆందోళన

హైదరాబాదు, జూన్ 4: తాత్కాలిక పద్ధతులో ఆంధ్ర ప్రాంతంలోనుంచి తీసుకున్న ఉద్యోగులకే ఉద్యోగాలలో ఉన్నతి ఇస్తున్నారని హైదరాబాదు నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం స్థానికసంఘం కిందటి వారంలో జరిగిన సమావేశంలో ఆందోళన ప్రకటించింది.

ఈ సంఘ సభ్యులలో ఎక్కువమంది పూర్వ హైదరాబాదు ప్రభుత్వ ఉద్యోగులు. ఇప్పుడు ఉద్యోగాలలో ఉద్యోగులకు ప్రభుత్వం ఇస్తున్న "ఉన్నతి" (ప్రమోషన్లు) పద్ధతి వల్ల తెలంగాణా ప్రాంతానికి చెందిన తాత్కాలిక ఉద్యోగులకే ఇప్పుడుపై ఉద్యోగాలలోకి పంపిస్తున్న పద్ధతివల్ల ఆ సూత్రాలకు కింద పరచిన డిమేరీకా, ఉభయ ప్రాంతాలకూ వర్తించే సామాన్య ఉద్యోగ హోదాల జాబితాలను రూపొందించేటప్పుడు ఏర్పడిన సభలో సంఘం ప్రతినిధులకు కూడా [illegible] ఇవ్వాలి.

ఉభయ ప్రాంతాలకు సామ్య హోదా [illegible] తయారయ్యేదాకా పెద్ద ఉద్యోగాలలోకి ఉన్నతి ఇవ్వడం నిలిపివెయ్యాలి. ఇప్పటికే పై ఉద్యోగాలలోకి పంపించినవారి ఉద్యోగ విధానకాలన్నీ తాత్కాలికమైనవని ప్రకటించాలి. ఉద్యోగంలో ఎంతకాలం పనిచేశారనే సంగతి పరిశీలించి తాత్కాలిక ఉద్యోగాలలో ఉద్యోగులను నియమించాలి."

ఆహార ధాన్యాలకరవు [illegible] పోతున్నందుకు ఒక తీర్మానం ఆందోళన ప్రకటించి కేంద్రప్రభుత్వం ఇచ్చే పద్ధతిలో భత్యం కూడా భత్యం ఇవ్వడం సరికాదని తీర్మానాన్ని కోరారు.

కేంద్రప్రభుత్వం ఇచ్చే [illegible] భత్యాలను రాష్ట్రప్రభుత్వం [illegible] కూడా ఇప్పించవలసిన [illegible] కోరారు. ఆ పద్ధతిని అనుసరించి లోగా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల ఉద్యోగుల వేతనాలను [illegible] స్వయంచేసి కనీసం మైనస్ [illegible] ఉద్యోగుల వేతనాల [illegible] వలసినదిగా ప్రభుత్వానికి [illegible] చేశారు.

ఇట్లు [illegible] ఇవ్వడంలో వివక్షత చూపించి ప్రభుత్వానికి వేరొక తీర్మానం తరువాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడేదాకా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఉద్యోగులకు మాత్రమే ఇప్పుడు ఇస్తున్నారు. ఇప్పటికే పై ఉద్యోగాలలోకి పంపించినవారి ఉద్యోగ విధానకాలన్నీ తాత్కాలికమైనవని ప్రకటించాలి. ఉద్యోగంలో ఎంతకాలం పనిచేశారనే సంగతి పరిశీలించి తాత్కాలిక ఉద్యోగాలలో ఉద్యోగులను నియమించాలి."

[illegible] ఇవ్వడం [illegible] ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఉద్యోగులకు మాత్రమే ఇప్పుడు రాకపోకల ప్రయాణఖర్చులు ఇస్తున్నారు. మన తమ కార్యాలయాలు నుంచి మైళ్ళకంటే ఎక్కువ దూరంలోవా సంఉంటున్న ఉద్యోగులకే సౌకర్యాన్ని వర్తింపచేయవలసినదిగా ఆంధ్ర ప్రాంత కార్యాలయాలకు ఈ ఉద్యోగులపిల్లలకు ఇస్తున్న విద్యా సౌకర్యాలను తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగులకు కూడా ఇప్పించవలసినదిగా, ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ ప్రాంతీయ సంఘం వ్యవహారం

9 వ తేదీ సమావేశంలో మంత్రుల పరిశీలన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 4: తెలంగాణా [illegible] వ్యవహారాలు, చేసే పనులూ తత్సంబంధమైన ఇతర సమస్యలను ఈ నెల 9 వ తేదీన జరిగే మంత్రుల సమావేశంలో పరిశీలిస్తారు.

రాష్ట్రీయ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఈసమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మంత్రులు శ్రీయుతులు కళా వెంకటరావు, కె. వి. నరసింగరావు, వి. వి. రాజగారలు సమావేశంలో పాల్గొంటారు. ఆర్థికశాఖ మంత్రి శ్రీ గోపాలరెడ్డికూడా బహుశా సమావేశానికి వస్తారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడేముందు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కాంగ

ట్రాక్టరు - విక్రయం.

'R' మోడల్ జాన్‌డీర్ ట్రాక్టరు క్రొత్తది, 46-69. H. P. డీజిల్ యింజన్‌కలది. కనీ పేటలతో పాటు అమ్మకమునకు [illegible] వలయు వారు మా వద్ద సాంపులు [illegible] చేసి కొనవచ్చును.

ఎ. సి. సుబ్బారెడ్డి, M. L. A.
ప్రెసిడెంటు.
లో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్
[illegible] వెల్లూరు.

వర్సాపురం కాలేజి వర్సాపురం
కావలెను

ఇంగ్లీషు, ఫిజిక్స్, లాజిక్, చరిత్ర, లెక్కలు, పాలిటిక్స్, ఎకనామిక్స్ బోధించుటకు లెక్చరర్లు.
ఇంగ్లీషు, జాగ్రఫీ బోధించుటకు స్పెషల్ ట్యూటర్లు.
తెలుగు, సంస్కృతి, హిందీ పండితులు.
ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటని, జువాలజీ, అగ్రికల్చర్ డెమాన్‌స్ట్రేటర్లు.
ఇంగ్లీషు, లెక్కలు, తెలుగు ట్యూటర్లు.
అగ్రికల్చరులో ఫీల్డుమాన్.
యూనివర్శిటీ రెగ్యులేషన్స్ ప్రకారం అర్హతలు కలిగియుండవలెను. క్లాసుకు ప్రాముఖ్యత యివ్వబడును.
జూన్ 20 వ తేదీలోగా సెక్రటరీ & కరస్పాండెంటుకు దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తు వకలు ఆంధ్రా యూనివర్శిటీ, రిజిస్ట్రారుకు పంపవలెను.
యూనివర్శిటీ రూల్సు ప్రకారం జీతము, గవర్నమెంటు రూల్సులో కలుపు భత్యము యివ్వబడును.
సెక్రటరీ & కరస్పాండెంటు,

వేసవిలో వుల్లాస మునకు ఫ్రూటాల్
PUBLICITY ARTS.

కస్తూరి
ప్రత్యేక ఆకర్షణ గల పరిమళ ద్రవ్యము

[illegible] కెమికల్
[illegible] డిస్ట్రిబ్యూటర్లు,
[illegible] గాండర్ రోకంగి
[illegible] వీధి, మద్రాసు-1.
[illegible] మెవర్సు
[illegible] పార్కువీధి,
[illegible]-1 & విజయనగరం.



బాల్టి
స్థాపితం 1920
[illegible] చర్మ, సుఖ
[illegible] చికిత్స
[illegible] పరిమళద్రవ్యం
రాగవాలపురం
[illegible] గోదావరిజిల్లా
[illegible] తమిళనాడు)

కావలెను

1957 జూలైనుండి కట్టడపు పనులలో పని చేయుటకు జనరల్ మెకానిక్సు, ఫిట్టర్లు, టర్నర్లు, వెల్డర్సు, ఎలక్ట్రిక్ పనివారలు, కేబుల్-జాయింటర్లు, కమ్మరిపనివారలు మొదలగువారు కావలెను. తెలిసిన పనివారలకు ఖాయమైన ఉద్యోగములలోనికి తీసికొనుటకు ముందు అవకాశములు కలవు. కనీస విద్యార్హత తెలుగు పాటు, ఎలెక్టు చేసిన సర్వీసు సర్టిఫికెట్లు కాపీలను దరఖాస్తులకు జతపరచి 10-6-57 లోగా జనరల్ మేనేజరు సన్యాసి సిమెంట్సు & జనరల్ ఇంప్రూవ్‌మెంట్సు లిమిటెడ్., బేతంచర్ల పోస్టు, కర్నూలుజిల్లావారికి పంపవలెను.

నోటిఫికేషన్

వ్యవసాయ కళాశాల, బాపట్ల.

ఆంధ్రా యూనివర్శిటీ 1 వ సంవత్సరం బి.ఎస్.సి., (వ్యవసాయం) విద్యార్థులకు, బాపట్ల వ్యవసాయ కళాశాలలో 1-7-57 న తెరువబడును.
నిర్ణీత ఫారములో దరఖాస్తులు ప్రిన్సిపాలు అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల వారికి 15-6-57 తేదికి లేక ముందుగా, చేరునట్లుగ పంపగోరడమైనది.
ప్రిన్సిపాల్, అగ్రికల్చర్ కాలేజి, బాపట్లవారికి 0.75 న. పై. చెల్లించి దరఖాస్తుఫారములు ప్రాస్పెక్టసు పొందవచ్చును.
డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-దక్కన్.

హిందుపురం మునిసిపాలిటి

హిందుపురం ఇ. సి. ఎం. హైస్కూలులో II గ్రేడు తెలుగు పండితులుగా నియమింపబడుటకు, 28-10-53 తేదిగల G. O. Ms. No. 2483 Edn ప్రకారం పూర్తి అర్హతలుగలవారివద్ద నుండి 12-6-57 తేదివరకు దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు ఫారములు, హిందుపురం మునిసిపల్ ఆఫీసులో 8 అణాలు చెల్లించి పొందవచ్చును.
బి. వి. నాయుడు,
కమీషనరు.
మునిసిపల్ ఆఫీసు, హిందుపురం.
31-5-57.

ది హిందూ కాలేజి.
మచిలీపట్నం.
17-6-57 న తెరువబడును.
బి. ఎ.
గ్రూపు I లెక్కలు (మైన్)
గ్రూపు V ఎకనామిక్సు (మైన్) చరిత్ర (సబ్సిడిరీ)
గ్రూపు VI తెలుగు (మైన్)
బి. కామ్ (పాస్)
పైనుల్ పబ్లిక్ పార్టు III ఎడ్వాన్సుడు [illegible] ఇంటర్ మీడియట్ అభిమతిస్తాను.
[illegible] (పాస్)
[illegible] కోరికను మంత్రి [illegible]
[illegible] ప్రభుత్వ [illegible] పనివారి [illegible]
[illegible] (మైన్) బోటనీ & కెమిస్ట్రీ (సబ్సిడిరీ)
[illegible] (మైన్) బోటనీ & కెమిస్ట్రీ (సబ్సిడిరీ)
ఫ్రీ యూనివర్శిటీ తరగతులు (లాస్ అండ్ హ్యూమానిటీస్)
ఆసుభవజ్ఞులగు లెక్చరర్లు, వ్యక్తిగత ప్రత్యేక పర్యవేక్షణ, ఆటలకు మంచి వసతులు గలవు. ప్రతి సంవత్సరము మంచి ఫలితములు డిస్టింక్షనులతో అనేక మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులగుదురు.
17-6-1957 వ 10 గంటల నుండి ఫ్రీ యూనివర్సిటీ తరగతులకు మరియు III బి. ఎ. క్లాసులకు చేర్చుకొనబడుదురు. అడ్మిషను ఫారము ప్రాస్పెక్టస్‌లకు, మూడు అణాల స్టాంపులతో కాలేజి ఆఫీసుకు దరఖాస్తులేవి పొందవచ్చును.
హాస్టలు వసతులు గలవు. రు. 2/-లు పంపిన హాస్టలు కు ప్రవేశఫారములు పంపబడును.
ఎం. గౌరినాథశాస్త్రి,
ప్రిన్సిపాల్.

[illegible] కమునకు డీలర్సునీమా
[illegible] సైదాబాద్
[illegible] సిటీలో నుంచి జనరల్ స్టోర్సు కలిగిన ప్రవేశములో 6000- చ. [illegible] కాళీ స్థలములో రేకుపాములు, ఒక రెస్టారెంటు కలిగిన [illegible] 0 చ. అ. జైశ్యాలముతో ఆధునిక సినీమా థియేటరు [illegible] పార్, థియేటరుగను ఆనుకొని కాళీస్థలము కలిగిన చదరపు [illegible] రూపాయిలకు కొంచెం అటు ఇటూలో లభించును.
ఎల్. ఎస్. పి. నటరాజన్,
69, కింగ్స్‌వే,
సికింద్రాబాద్-దక్కన్.

చింతలిపాటి సత్య [illegible] సెంట్ థెరిసాస్ స్త్రీల కళాశాల
ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా.
1957 జూన్ 21 తేదీని [illegible] తెరువబడును. ప్రీ-యూనివర్శిటీ తరగతిలో కనుట కై ఎలిజిబిలిటీగల ఎస్. [illegible] ఎల్. సి. సర్టిఫికెటు గలవారు, మెట్రిక్యులేషన్‌లో ఈ తీర్గులైనవారు, యూనివర్శిటీ వారిచే గుర్తింపబడిన, ప్రైవేటు [illegible] అర్హతలు గల [illegible] వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
కళాశాలలో బోధింపబడేవి యివి.
పార్టు I ఎ. యింగ్లీషు.
బి. తెలుగు, హిందీ
పార్టు II గ్రూపు ఎ.
మేథమేటిక్స్
ఫిజికల్ సైన్సు
బయోలాజికల్ సైన్సు
గ్రూపు బి.
[illegible]
కాల్డ్ హిస్టరీ-ఎకనామిక్సు
అండ్ కాంటెంపరరీ
కంటియన్ హిస్టరీ-సివిక్స్
నుంచి హాస్టలు వసతికూడా యివ్వబడును.

బాగ్దాద్ రాజ్యాల సైనిక సంఘంలో అమెరికా చేరిక

సమిష్టి సైనికాధికారవర్గస్థాపన విషయంలో కలతలు

కరాచీ, జూన్ 3: బాగ్దాద్ కూటమి, సైనిక సంఘంలో నేడు అమెరికా చేరింది. ఇందుకు, ఈ కూటమిలోని అన్ని రాజ్యాలు సంతోషించాయి. దీనితో ఒక్క ఈ కూటమిలో చేరాను అని అనడం వినా, తక్కినఅంతఃపనిని అమెరికా పూర్తి చేసింది. ఈ కూటమి తాలూకు అన్ని సంఘాలలోను చేరింది. ముందు ఆర్థిక సంఘంలోను తర్వాత విద్రోహ నిరోధ సంఘంలోను, ఇప్పుడు ఈ సైనిక సంఘంలోను చేరింది.

అమెరికా అభయం

ఇవ్వాళ్ల ఈసంఘం, పాక్ ప్రధాని శ్రీ సురవర్దీ అధ్యక్షతన జరిగింది. ఆయనే, అమెరికాను, ఇందులో చేరవలసిందిగా ఆహ్వానించారు. దాన్ని అందుకొని, అమెరికా అందులో చేరినట్లు ఆదేశం తరపున వచ్చిన వక్త శ్రీలాయ్ హాండర్సన్ ప్రకటించారు. "మేము ఈ సంఘంలో చేరడం వల్లనే, బాగ్దాద్ కూటమిని, మేము ఎంతోగా బలపరుస్తున్నదీ వ్యక్తం అవుతున్నది. కమ్యూనిస్టు దురాక్రమణ, ఈ రాజ్యాలమీద జరక్కుండా మేము చేయగల్గినంతా చేస్తాము" అన్నారు.

సురవర్దీ సంతోషం

నేడు జరిగిన ఈకూటమి మంత్రుల సమావేశానికి 86 మంది ప్రతినిధులు, పరిశీలకులు, 30 మంది వారి సలహాదార్లు హాజరైనారు. సూయజ్ గొడవ అనంతరం, బ్రిటన్, ఈసమావేశానికి ఇప్పుడు హాజరైంది. శ్రీ సురవర్దీ ఈ సభను ప్రారంభిస్తూ, అమెరికా ఆసక్తికలంలోనే, బాగ్దాద్ కూటమిలో పూర్తిగ చేరుతుందన్న భావాన్ని వ్యక్తం చేశారు. బి కూ త్రాన్ని మెచ్చుకున్నారు. "మా అందరికీ అమెరికా, బ్రిటన్‌లు, అన్ని విషయాలలోను సహాయం చేస్తుండడం కన్నా, కావలసింది ఇంకోటి లేదు" అని శ్రీ సురవర్దీ ఒక సందర్భంలో పాన్ని వ్యక్తం చేశారు.

బ్రిటనల ఆనందం

గ్రాన్ కూటమి సైనిక సంఘంలో చేరుట: ప్రవేశాన్ని, ఇరాక్, బ్రిటన్‌లు కూడా మెచ్చుకున్నాయి. "మాకు పుర్నశక్తి కూడా సామర్థ్యాలు పరిమితమైనవి. అందువల్ల అమెరికా సైనిక సహాయం, అరిక సహాయం అవసరం" అని టర్కీ ప్రధాని శ్రీ మారిసయిద్ అన్నారు. ఇది ఇప్పుడు బాగ్దాద్ కూటమి బ్రతికింది అని శ్రీ సిల్వీన్ లాయిడ్ తుట్టు పదిలారు.

అయితే కలతలు

అయితే అప్పుడే ఈ సంఘంలో సమిష్టి సైనిక మండలం ఏర్పాట్లను గురించి కొన్ని తగాదాలు బయలుదేరాయి. బహిరంగోపన్యాసాలు, అవి, పూర్తిఅయిన అనంతరం, వీరు రహస్య సమాలోచనలకు దిగినప్పుడు, బాగ్దాద్ కూటమి రాజ్యాల సైనిక వ్యవహారాలను గురించి చూస్తూవుండేందుకు, సమిష్టి సైనికాధికారవర్గం స్థాపించాలని చర్చవచ్చింది. బ్రిటిష్ విదేశాంగమంత్రి దీన్ని గూర్చి మాట్లాడారు. అమెరికా, టర్కీ, భారాలు కూడా ఇందుకు అనుకూలంగా వున్నట్లు తెలుస్తోంది. కాని ఇరాక్, పాకిస్తాన్‌లకు ఈ పద్ధతి నచ్చినట్లు లేదు. ఈ రాజ్యాలు విడివిడి సంధులు, విడి విడి ఏర్పాట్లు చేసుకుంటామని వాదించినట్లు తెలుస్తున్నది. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని గూర్చి నిపేదిక తయారవుతోంది. దీన్ని బుధవారం నాడు పరిశీలిస్తారు.

పురపాలక సంఘ ఉద్యోగులకు కరవు భత్యం

శ్రీకాకుళం, జూన్ 1: స్థానిక పురపాలక సంఘం శాసన సభ్యుడు, పురపాలక సంఘాధ్యక్షుడు అయిన శ్రీ పి. సూర్యనారాయణ అధ్యక్షతన మే 30 వ తేదిని సమావేశమై 100 రూపాయలలోపు వేతనాలుకలిగిన పురపాలక సంఘ ఉద్యోగులకు నెలకు ఆరు రూపాయలు కరవు భత్యం మంజూరు చేసినది.
హరిజన వాడలోని పిఠి, శాకర్ పాహాబ్ పేట వీధుల అభివృద్ధికి 6,400 రూపాయలు, సాంబశివ పార్కులో నూయి త్రవ్వడానికి 2800 రూపాయలు, పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో మరొక హాలు నిర్మించడానికి 4,900 రూపాయలుకూడా పురపాలక సంఘం మంజూరు చేసినది.
పురపాలక సంఘం సమావేశంలో మొదట శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి మృతికి సంతాపం దెలిబుచ్చుతూ తీర్మానించినది. పంతులుగారి చిత్రపటం పురపాలక సంఘ హాలులో ఉంచడానికికూడా తీర్మానించడమైనది. (స్వ. వి.)

శీతజ్వర నివారణ మందు

కార్పొరేషనుకు ఉత్పత్తిదార్ల బహూకరణ

మద్రాసు, జూన్ 4: భారతదేశంలో స్క్వాడ్ మందులు తయారు చేస్తున్న పారాభాయి కెమికల్సు కంపెనీవారు నివజ్వరనివారణకు ఉపయోగపడే "డైక్లిస్టిసిన్" అనే మందు రూ 2500 కిమ్మత్తుచేసే సరుకును ఉచితముగా కార్పొరేషను వైద్యశాలల్లో అస్పత్రులను నిరుపేదలకుగాను వాడగలందులకు బహూకరించి ఉన్నారు. ఈ మందును కార్పొరేషను కమీషనరు శ్రీ డి. లాలసుందరం కృతజ్ఞతతో స్వీకరించారు.

సానిటరీ ఇన్‌స్పెక్టర్ల పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 3: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ డైరెక్టరు అధ్యక్షతన ఈ సంవత్సరం (1957) ఏప్రిల్ మాసంలో గుంటూరు, విశాఖ వైద్య కళాశాలలో నిర్వహించిన సానిటరీ ఇన్‌స్పెక్టర్ల సప్లిమెంటరీ పరీక్ష మొదటి విభాగంలో దిగువ నెంబర్ల విద్యార్థులు ఆయావిషయాలలో కృతార్థులయ్యారు.

ఎలిమెంటరీ అండ్ అప్లైడ్ ఫిజియోలజీ

విశాఖ వైద్యకళాశాల: 8 5 12 14 15 16 17 18 20 21 23 24 25 26 27 28 29 31 34 37.

గుంటూరు వైద్యకళాశాల: 39 41 42 43 44 45 46 47 48 49 50.

ఎలిమెంటరీ బాక్టీరియోలజీ అండ్ పారసైటాలజీ

విశాఖ వైద్యకళాశాల: 1 2 4 5 7 13 16 17 18 22 25 28 29 31 32 33 34 36 37 38.

గుంటూరు వైద్యకళాశాల: 39 40 42 46 47 48 49 50.

కాశ్మీరుపై బాగ్దాద్ కూటమి సమావేశంలో రహస్యచర్చ

పాకిస్తాన్‌కు ఇరాక్ వత్తాసు

కరాచీ, జూన్ 3: బాగ్దాద్ కూటమి మంత్రుల సంఘం రహస్య సమావేశంలో పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను చర్చకు తీసుకురాగలదని తెలుస్తోంది. ఈ సమావేశం రేపుజరుగుతుంది.

ఇవ్వాళ్ళ ఒక రహస్య సమావేశం జరిగింది. ఇందులో మాట్లాడుతూ, బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈ కూటమిలోని రాజ్యాల ఆర్థిక సమస్యలను ఎంత ప్రముఖంగా విచారణ చేస్తున్నామో, అంత ఇదిగాను రాజకీయ సమస్యలను గూర్చి కూడా విచారించాలని సూచించారని, ఆ సూచనను అంతా ఆమోదించారని తెలుస్తున్నది.

సైప్రస్‌గూడా వస్తుంది

ఇక రేపటి సమావేశంలో పాకిస్తాన్, కాశ్మీర్ సమస్యను తెస్తే, టర్కీ, సైప్రస్ సమస్యను తెస్తుందని తెలుస్తోంది. ఈ రేపటి ఈ సమావేశంలో మంత్రులు, వారి సలహాదార్లు మాత్రమే పాల్గొంటారు.

కాశ్మీర్‌నుగూర్చి ఇరాక్ ప్రధాని

ఇవ్వాళ్ళ జరిగిన ఈ సంఘం బహిరంగసమావేశంలో, పాకిస్తాన్ కాశ్మీర్‌ను గూర్చి, పేరు చెప్పి ప్రసంగించలేదు గాని, ఇరాక్ ప్రధాని శ్రీ నూరీ సయిద్ ఆ పనిచేశారు. శ్రీ సురవర్దీ డొంక తిరుగుడు గా మాట్లాడితే, శ్రీ సయిద్ తన మనస్సును బయట పెట్టకు వేసుకున్నారు.

పాకిస్తాన్ మహాటోపిక చూపిందట

శ్రీ సయిద్ ఈ లా అన్నారు: "కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవాలని, పాకిస్తాన్ ఎంతో ఓపికతో, ఎన్నో ప్రయత్నాలు చేసింది. కాని ఆ ప్రయత్నాలేమీ పొగిరాలేదు. శాంతియుతంగా ఈ సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు. భారతదేశం విభజన జరిగినప్పటినుంచీ, ఈ సమస్యమీద అందర్ని వేధిస్తూ వస్తోంది. కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఇచ్చేపద్ధతిని ఈ సమస్య పరిష్కారం కావాలి. సమితి సూత్రాలకు భంగం వాటిల్లని పద్ధతిని ఇది పరిష్కారం కావాలి. భద్రతామండలి తీర్మానాలను అమలుపరిస్తే, ఇది తేలుతుంది. ఆ తీర్మానాలకు అనుగుణంగా ఇదితేలేట్లు మనం అంతా అన్ని ప్రయత్నాలు చెయ్యాలి."

సురావర్దీ డొంక తిరుగుడు ప్రసంగం

శ్రీ సురావర్దీ ప్రసంగంలో, ఈ సమస్య గూర్చి బహిరంగ ప్రస్తావికేక పోయినా, గూఢంగా, ఆయన మనస్సు వీమిటో, అందులో కన్పించింది. పశ్చిమ ఆసియా సమస్యలను గూర్చి మాట్లాడుతూ, ఈయన "సామ్రాజ్యవాదం, జాతీయతత్వం" అంటుకొన్ని మాటలు ప్రయోగించారు. ప్రయోగించి ఇల్లా అన్నారు.
"మాయింటి ప్రక్కవే ముందు బల ప్రయోగం క్రియలలో తల ఎత్తింది-ఆబలమే ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని, స్వయం. నిర్ణయాధికారాన్ని, అణిచివేసింది. కొన్ని కొన్ని రాజ్యాలు సమితి ధర్మ ప్రణాళికకు దొంగభజనలు చేస్తు, స్వార్థకోసం తమ ఇష్టం వచ్చినట్లు నడుస్తున్నాయి. దీనితో అంతర్జాతీయమైన అరాజకం ఏర్పడుతోంది. దాన్ని మనం అరికట్టాలి.

మమ్మల్ని మాత్రం ఇరికించకండి

శ్రీ సిల్వెన్ లాయిడ్ సభ్యులు ఇట్లా నిర్మొహమాటంగా మాట్లాడం భాగా వేవుండగానే, కాని ఈమాటలు ఇందులోని ఇతర సభ్యులను ఎంతమాత్రం బంధించావు అని, ఈమాటలను ఇతరులు ఒప్పుకున్నట్లు కాదని విశదం చేశారు.

బొంబాయిలో శీతజ్వర బాధ: పరిశ్రమలకు దెబ్బ

ఇప్పటికి 21 మంది మృతి: దక్షిణాదిన పల్లెలకు వ్యాప్తి

బొంబాయి, జూన్ 3: బొంబాయిలో శీతజ్వరంవల్ల ఇప్పటికి 21 మంది మరణించారు. నగరంలో యీ వ్యాధి యింకా తగ్గుముఖం చూపలేదు. మే 21 నుండి ఇవాళటివరకు 2741 మందిని ఆస్పత్రులలో చేర్చారు. మరో 9 వేల మంది ఆస్పత్రికి వెళ్ళి మందులు తెచ్చుకొన్నారు. ఇంకా రెండుమూడురోజుల తర్వాతగాని వ్యాధి తగ్గే సూచనలు కన్పడవని, బొంబాయి నగరపాలక కమీషనర్ అన్నారు.
విద్యాలయాలు యీనెల 2 వ వారంలో తిరిగి ప్రారంభం కావుండా కొన్నాళ్ళపాటు వాయిదా వేయాలని ఆలోచిస్తున్నారు.
ఫ్యాక్టరీలలో, పారిశ్రామిక సంస్థలలో, కేవులలో, కార్మికులు చాలా పలచబడ్డారు. 3 లక్షల పైచిలుకు కార్మికులు పనిచేసే బట్టలమిల్లులు కొద్దిమందితో నడుపుతున్నారు. డ్రైవర్లు కండక్టర్లు పనిలోకి రావుండుట, 90 బస్సులు, 30 ట్రాములు నిలచిపోయాయి. ఏ బస్సుస్టాండువద్ద చూచినా, ఏ ట్రాము దగ్గర చూచినా, జనం బారులుతీర్చి ఉంటున్నారు.
కేవులో పనిచేసే 10 వేల మందిలోనూ 8 వేల మంది గైరు హాజరైనారు. కేవువద్ద ఉండే యితర సంస్థల్లోకూడా పని దెబ్బతిన్నది.
తపాలా కార్యాలయాల్లో పనిచేసే వారిలో సగానికి సగం యీ జ్వరానికి లోనయ్యారు. అందువల్ల, తపాలా కార్యాలయాలు పనిచేయవలసిన కాలం తగ్గించారు.
ఉత్తరాలు, యిదివరకు రోజు రాలుగు సార్లు బట్వాడా చేయిస్తుంటే, ఇప్పుడు రెండుసార్లే బట్వాడా చేస్తున్నారు. రిజిస్టరు ఉత్తరాలు, బంగీలు రోజూ ఒకసారే బట్వాడా చేస్తున్నారు. కొన్నికోస్తా తపాలా ఆఫీసుల్లో, మామూలు ఉత్తరాలు, రిజిస్టరు ఉత్తరాలు రోజూ ఇక ఒకసారి మాత్రమే ఇస్తారు.

వ్యాధినిరోధచర్యలు

అంటు వ్యాధులచట్టంక్రింద, శీతజ్వరనివారణకి కాక్కాలికంగా ప్రభుత్వం కొన్ని నిబంధనలు ఇవాళ్ళ అమలు జరిపింది. ఈ నిబంధనల వలన ఉచితం, వ్యాధినిరోధ చర్యలు తీసుకోడానికి నగర పోలీసు కమీషనర్‌కు, జిల్లా మేజస్ట్రేటుకు, విశేషాధికారాలు లభిస్తాయి.

ఉచితంగా మందులు సప్లై

నగరపాలక కమీషనరు శ్రీ పి. ఆర్. నాయక్, యనాళ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, నగరంలో, శీతజ్వరబాధితులకు ఉచితంగా ఇంజక్షనులు యిచ్చేందుకు, 25 మందినైద్యులకు, ఒక్కొక్కరికి 50 ట్రైపో మెడిక్ బల్బులను పురపాలకసంఘం సరఫరా చేసిందని యిదివరకే, 7580 వేల ఎ.పి.సి బిళ్ళలను నగరం వైద్యసంస్థలకు, వైద్యులకు పప్పయి చేస్తున్నామని చెప్పారు.
క్రితం సోమవారం నాడు, యీవ్యాధి అంటువ్యాధిలా నగరంలో బహుళంగా వ్యాపించిందని, ముద్రాసులో మూడిరకు అయితే, రెండుమూడు రోజుల్లో యీవ్యాధి యిక్కడకూడా తగ్గుముఖం చూపవచ్చని, కమీషనర్ అన్నారు.
విద్యాలయాలను యిప్పుడప్పుడే తెరవకుండా, వాయిదావేయించే విషయం, కేవు తమ ప్రభుత్వాధికార్లను కలుసుకొని చర్చిస్తానని తెలియజేశారు. జన సమ్మర్దం ఎక్కువగా ఉండేచోట్లకు వెళ్లిరాదని, అలా వెడితే వ్యాధిసోకుతుందని, కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

టీకాల మందు

శీతజ్వరం రాకుండా నిరోధించేందుకు, వాక్సీన్ (టీకాల మందు) తయారుచేయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

కలకత్తాలో నలుగురు మృతి

శీతజ్వరంవల్ల కలకత్తాలో ఇవాళ్ళటికి యిద్దరు చనిపోయారు. ఇప్పటికి వ్యాధివల్ల చనిపోయినవారి సంఖ్య నాలుగు అయింది.
ఈ జ్వరం తగిలిన సుమారు వెయ్యిమంది నగరంలోని వివిధఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని అధికార వర్గాలద్వారా తెలిసింది.
మిల్లులలోనూ, కర్మాగారాలలోనూ చాలామందిపనివారు పనిలోకి రావడం లేదు. ఒక మిల్లువారు, చాలామంది కార్మికులు రావుండుట మిల్లు మూసివేయవలసి వస్తున్నట్లు ప్రకటించారు.
నగర పారిశుద్ధ్యం కాపాడే ఊడ్పు, కుప్పపనివాళ్ళలో చాలామందికి శీతజ్వరం తగిలి పని చూసేశారని, నగర కమీషనర్ శ్రీ పి. వి. కాలా అన్నారు.

ఫుట్‌బాల్ పోటీలవిరమణ

ఆటగాళ్ళలో చాలామందికి యీ జ్వరం రావడంవల్ల జూన్ 8 న ప్రారంభం కావలసిన ఫుట్‌బాల్ బాలీగ్ పోటీలు వాయిదా పడ్డాయి.

పల్లెలకుకూడా వ్యాధి

కోయంబత్తూరు, జూన్ 3: ఈ పట్టణం శీతజ్వరం వ్యాప్తి చాలా ఎక్కువైంది. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో రోగుల సంఖ్య యివాళ అధికమైంది. పట్టణం శీతజ్వరానికి లోనైనట్లు ప్రకటించాల్సిందిగా, పురపాలనాధికారులు కలెక్టరును కోరారు.
ఈ జ్వరం చుట్టుప్రక్కల పల్లెటూళ్లకు కూడా వ్యాపించినట్లు, యీరాత్రి వర్తమానం చేరింది.

కాశీలో శీతజ్వరం

వారణాసి, జూన్ 3: ఇటీవల కాశీలో శీతజ్వరం పోకివారి సంఖ్య అధికమైనది. మద్రాసు నుంచి వచ్చిన యాత్రికులవల్ల ఈ వ్యాధి కాశీ నగరానికి వ్యాపించి ఉండవచ్చునని వైద్యులు చెబుతున్నారు.
శీతజ్వరం సోకినవారి సంఖ్య పెరుగుతున్నప్పటికి ఆందోళన చెందవలసిన పరిస్థితి ఏర్పడలేదని, ఇంతవరకు ఆ వ్యాధి సోకినవారిలో ఎవరిని చికిత్సార్థం ఆస్పత్రులలో చేర్చుకొనవలసి వచ్చిన అగత్యం కలుగలేదని కాశీ సివిల్ సర్జన్ చెప్పారు.
అప్రమత్తతలో ఉండి శీతజ్వరం నిరోధించడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వం జిల్లా పరిషత్తు వైద్యశాఖాధికారులను ఆదేశించినది. (స్వ. వి.)

బెంగుళూరులో ఒకని మృతి

బెంగుళూరు, జూన్ 3: ఈ పట్టణంలో ఇంతమటుకు 23 మందికి శీతజ్వరం వచ్చింది. ఆరోగ్యశాఖాధికారులకు చేరిన వార్త ప్రకారం ఒకడు యీ జ్వరంవచ్చి చనిపోయినట్లు తెలిసింది.
మైసూరు రాష్ట్రం అంతా, శీతజ్వరానికి గురియైందని, రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.

మధురలో వెయ్యి మందికి జ్వరం

మధుర, జూన్ 3: ఈ పట్టణంలో, క్రితం వారంలోనూ, వివిధ వైద్యాలయాల్లో వెయ్యిమందికిపైగా శీతజ్వరానికి చికిత్సపొందారు. పింగ్ పూర్‌లో వచ్చినమాదిరి జ్వరం యిక్కడివచ్చింది.
ఈ జ్వరం [illegible] పంచడానికి [illegible] అంటు వ్యాధి [illegible] యిక్కడ ఆకస్మికంగా [illegible] ఉంది.

వేలూరులో కొ[illegible]

శీతజ్వరం వేలూరులో వ్యాపించి ఉన్నది. [illegible] రోగులు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. [illegible] అంతటా వ్యాపించి [illegible] వైద్యాధికారిణి వార్త[illegible] గ్రామ ప్రాంతాలవారు [illegible] యం చేయటానికి సంవ[illegible] తిరుగుతూ వుంది.
తిరుచ్చి, త్రిచరాపల్లి ప్రాంతాలలో యీ వ్యాధి [illegible] పట్టు వర్తమానం అందినదనీ, చర్యలను అధికారులు చేపట్టు[illegible] తిరుచ్చి కలెక్టరు సర్వసలో అపిస్టు తెలియజేస్తున్నారు.

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, జూన్ 4: మధ్యాహ్నం 3 గంటల ధరలు

వెండిరెడీ	184.7.0
,, వాయిదా	182.7.0
బంగారంరెడీ	105.15.0
,, వాయిదా	105. 9.0
ఆముదపుగింజలు సెప్టెంబరు	176.50
వేరుసెనగ ఆగస్టు	172.62
వేరుసెనగపప్పు రెడీ	85.8.0
అవిశెగింజలు రెడీ	29.8.0
అవిశెనూనె రెడీ	16.4.0
ఆముదం రెడీ	84.4.0
వేరుసెనగనూనె రెడీ	19.14.0
సైగర్ విత్తనాలు రెడీ	27.8.0

కాలేజీ [illegible] ప్రవేశములు [illegible] ఈ దిగువ కోర్సు[illegible] బడును.
1. అగ్రికల్చర్ [illegible] లోనూ, అట్సులోనూ, వర్సిటీకోర్సు.
2. బి. ఎస్; లెక్కలు, ఫిజిక్స్, బోటన్, ఎకనామిక్సు, హిస్టరీలు మైన్లు.
కొద్దిమందికి మాత్రమే హాస్టల్ వసతులు కలవు.
4 అణా స్టాంపులతో ప్రాస్పెక్టసుకు దరఖాస్తు ఫారమునకు వ్రాయండి. దరఖాస్తు ఫారముతో పాటు ఒకరూపాయి రిజిస్ట్రేషను ఫీజు కూడ పంపవలెను.
ప్రిన్సిపాల్.

తేయాకు కాఫీ మీద ఇప్పుడు అధిక సుంకం లేదు

ఇటీవల తేయాకు కాఫీల మీద విధించిన అదనపు ఎక్సైజ్ సుంకము రద్దు చేయబడినది. తేయాకు కాఫీల ధర 1957 మే 16 వ తేది పూర్వపు ధర కంటే ఎక్కువ ఉండరాదు.

న్యాయమైన ధరనే చెల్లించండి.

DA-57/53

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి.
తయారు చేయువారు:
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3, New Delhi-1.

దక్షిణ రైల్వే

మద్రాసు - బొంబాయిల మధ్య సెలవుదినములకు ప్రత్యేకరైళ్లు.

మద్రాసు, బొంబాయిలమధ్యనున్న ప్రయాణీకుల రద్దీని తగ్గించుటకునూ, మద్రాసు - బొంబాయి మైలుబండ్లు, ఎక్స్‌ప్రెస్ బండ్లలోని అధిక రద్దీని తగ్గించుటకునూ, ఈ దిగువ నుదహరించిన తేదీలలో నం. 13, 14 మద్రాసు - బొంబాయి బైవీక్లీ జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడిచే మైలులలో మొదటి తరగతి, 8 వ, తరగతి పెట్టెలు కలిగిన సెలవుదిన ప్రత్యేకరైళ్లు ఇరువైపులు, మద్రాసు - బొంబాయిల మధ్య ప్రయాణంచేయును. నం. 13, 14 ఎక్స్‌ప్రెస్ బండ్లు యే స్టేషనులలో ఆగుటకు నిర్ణయించబడినవో అదే స్టేషనులలో ఈ సెలవుదిన ప్రత్యేకరైళ్లుకూడ ఆగును.

మద్రాసు నుండి బొంబాయి పోవు సెలవుదిన ప్రత్యేకరైళ్లు తేదీలు.	బొంబాయి నుండి మద్రాసు పోవు సెలవుదినపు ప్రత్యేక రైళ్ల తేదీలు.
మద్రాసు సెంట్రల్‌లో బయలుదేరుట } 13.00 x o ॥ లకు	బొంబాయిలో 09.40 x o ॥ బయలుదేరుట } x o ॥
బొంబాయి చేరుట 20.00 x o ॥ లకు	మద్రాసు సెంట్రల్ చేరుట } x o ॥
(1) 5-6-57 బుధవారం	(1) 7-6-57 శుక్రవారం
(2) 11-6-57 బుధవారం

తేలికగా
ఉపయోగింప
డ్రిస్ట్రిబ్యూటర్లు:
ఆడిసన్ & కంపెని
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 2
పాంచి: చెంగుమారు; అన్ని పటణాలలో సాకిసులు గలవు.

టెండరు నోటీసు

మాడుగుల పంచాయితీ (విశాఖజిల్లా)

మాడుగుల పంచాయితీకి, యీ దిగువ పామానులు, 1957-58 సం॥ యునకు పబ్లియి చేయుటకు, ఎదురుగా, తెల్పిన మొత్తము డిపాజిట్లు చేయుచు, సీలు టెండర్లు 10-6-57 తేదీ సాయంకాలం 5 గంటలలోగా, యీ క్రింద పంతకము చేసినవారికి అందునట్లు పంపుకొనవలెను. పదరు టెండరులు, 11-6 57 వుదయం, 9 గంటలకు తెరవబడును.

వరుస నెం.	పబ్లియి చేయు వస్తువులు వగైరా	కొనవలసిన, వివరములు.	టెండరు డిపాజిట్టు.
1.	ఎద్దులకు చిట్టు, పులవలు	రోజు 1 కి 0-12-0 చిట్టు ,, 0-12-0 పులవలు	రు. 25
2.	ఎద్దులకు కావలసిన గడ్డి	రు. 850/-	రు. 18
3.	పంచాయితీ మానియల్సు బంట్రోతులకు, యివ్వవలసినదుస్తులు (నిక్కరు, పేంటు, అఫ్‌షర్టు (కాకి) చీరలు 40 నెం. 7 గజాలు 1 కి.	కాకీగుడ్డ, ఒక గజం ధర, ఒకొక్క చీర ధర రు. 450/-	రు. 25
4.	పైదుస్తులు కుట్టుట కు	నిక్కరు 1 కి, పేంటు 1 కి, అఫ్‌షర్టు 1 కి కుట్టుకూలి	రు. 5
5.	ఒక చెత్తబండి (Rubbish cart) పైరుచక్రములతో	బండీ ధర	రు. 15
6.	విధి, దీపములు	సెట్టు 1 కి (No. 8 sets)	రు. 5

షరా:—యింకా యితర విషయములు, పంచాయితీ ఆఫీసులో బోగట్టా చేసుకోవలెను.

మాడుగుల, 31-5-57. బి. ప్రకాశరావు, బి. ఎ. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. మాడుగుల పంచాయితీ.

గుంటూరు జిల్లాబోర్డు వేలము నోటీసు

గుంటూరు జిల్లాలో కృష్ణా పుష్కర మందర్భములో తే 20-6-1957 ది మొదలు 4-7-1957 వరకు పుష్కర యాత్రాస్థలములలోనికి వచ్చు బండ్లమీదను పశువులమీదను, సుంకములు మద్రాసు పబ్లికు, హెల్తు ఆక్టు, 118 శెక్షన్ క్రింద, వసూలుచేయు హక్కున్నూ, నీటిమార్గములద్వారా ప్రయాణముచేయు యాత్రికులపైన పదరు ఆక్టు 117 శెక్షన్ క్రింద విధించబడు పన్ను వసూలుచేయు హక్కున్నూ, ఈ దిగువ నుదహరింపబడిన స్థలములలో ఆ యా తేదీలయందు వేలము వేయబడును. పాట, పాడదలచినవారు ఆ యా స్థలములలో, ఆ యా తేదీలలో హాజరు కావలసినది.

వరుస నెం.	పుష్కరయాత్రి స్థలము	వేలము జరుగు స్థలము	వేలము వేయు అధికారి	వేలము జరుగు తేదీ, గంటలు.
1.	తాడేపల్లి	లోకలుఫండ్ రహదారి బంగాళా మంగళగిరి	జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు గారి పర్సనల్ అసిస్టెంటు	6-6-57 ఉదయము 11 గం॥
2.	వైకుంఠపురము	రహదారి బంగాళా అమరావతి	డిటో	7-6-57 ఉదయము 10 గం॥
3.	అమరావతి	డిటో	డిటో	7-6-57 మధ్యాహ్నము 2 గం॥
4.	చామర్రు	రహదారి బంగాళా అచ్చంపేట	లైసెన్సు ఇన్‌స్పెక్టరు పత్తెనపల్లి	6-6-57 మధ్యాహ్నము 2 గం॥
5.	పాండుగల	బోర్డు హైస్కూలు గురజాల	డిటో	7-6-57 మధ్యాహ్నము 2 గం॥
6.	పెదకొండూరు	బోర్డు హైస్కూలు పెదపాలెం	లైసెన్సు ఇన్‌స్పెక్టరు తెనాలి	6-6-57 ఉదయము 10 గం॥
7.	కలనుగోటిపురం	బోర్డు హైస్కూలు కొల్లిపర	డిస్ట్రిక్టుబోర్డు రెవెన్యూ ఆఫీసరు, గుంటూరు	6-6-57 ఉదయము 10 గం॥
8.	చిలుమూరు	లోకల్ ఫండ్ పత్రము, కొల్లూరు	డిటో	7-6-57 ఉదయము 10 గం॥
9.	కొల్లూరు	డిటో	డిటో	7-6-57 మధ్యాహ్నము 2 గం॥
10.	హనుమానులపాలెం	లోకల్ ఫండ్ పత్రము, హనుమానులపాలెం	లైసెన్సు ఇన్‌స్పెక్టరు తెనాలి	7-6-57 మధ్యాహ్నము 2 గం॥
	వెల్లటూరు	పంచాయితీ పత్రము వెల్లటూరు	డిస్ట్రిక్టు బోర్డు రెవెన్యూ ఆఫీసరు, గుంటూరు	8-6-57 మధ్యాహ్నము 3 గం॥
12.	పె.	లోకల్ ఫండ్ రహదారి బంగాళా	లైసెన్సు ఇన్‌స్పెక్టరు తెనాలి	8-6-57 మధ్యాహ్నము 3 గం॥

పూర్తి వివరములు తెలుసుకోవలె అల్లాబోర్డు రెవెన్యూ ఆఫీసరుగారి వద్ద నుంచినవారు జిల్లాబోర్డు ఆఫీసులోగాని, వసూలుచేసిన కనుగొనవచ్చును. పై చెప్పబడిన లైసెన్సు ఇన్‌స్పెక్టర్లు

జిల్లాబోర్డు ఆఫీసు, గుంటూరు. 29-5-57.

Sd/- కె. నా, హనుమంతరావు, స్పెషల్ ఆఫీసరు.

క్రీడా రంగం:

ఇంగ్లండు 3 వికెట్లకు 378 పరుగులు

రెండవ ఇన్నింగ్సులో మే '193 నాట్ అవుట్'

బర్మింగ్‌హామ్, జూన్ 3: ఎడ్‌బాస్టన్ మైదానంలో వెస్టు ఇండీస్‌తో మిందటి ఒప్పందపాటిలో నేటి సాయంకాలం ఆట ముగిసే సమయానికి ఇంగ్లండుజట్టు రెండవ ఇన్నింగ్సులో 3 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేశారు. ఆట రేపటితో సమాప్తం అవుతుంది.

ఇంగ్లండు రెండవ ఇన్నింగ్సులో కాప్టన్ పి. బి. హౌచ్. మే ఇంతవరకు 193 పరుగులు చేశారు. ఎస్. పి. కౌడ్రే 78 పరుగులు (నాట్-అవుటు), పి. ఇ. రిఛర్డ్‌సన్ 84 పరుగులు, డి. బి. క్లోజ్ 42 పరుగులు చేశారు. డి. జి. ఇన్సోల్ పరుగుచేయకుండా అవుటు అయ్యారు.

మే ఇది వరకు ఏ టెస్టుపాటీలోను ఇన్ని పరుగులు చేసి ఉండలేదు. ఆయన 1951లో దక్షిణాఫ్రికాతో పాటీలో 138 పరుగులు మాత్రం చేశారు.

స్కోరు: ఇంగ్లండు - మొదటి ఇన్నింగ్స: 186 పరుగులు. వెస్టు ఇండీస్: 474 పరుగులు.

పోలో ఆటలో భారత జట్టు గెలుపు

కౌడ్రే వార్క్ (సస్సెక్స్), జూన్ 2: భారత పోలోజట్టు నేడు ఇక్కడి జరిగిన ఆటలో విండ్సర్ పార్క్ జట్టును 6-4½ స్కోర్ జట్టులో డ్యూక్ ఆఫ్ ఎడింబరో ఉన్నారు.

విండ్సర్ పార్క్‌కు అర్ధగోలు 'హాండికాప్' లభించినది.

కుమారి ఉడ్‌బ్రిడ్జి గెలుపు

బెంగుళూరు, జూన్ 3: మైసూరు రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ నేటి సాయంకాలం సమాప్తమైనవి. కబ్బన్‌పార్క్‌లో జరిగిన స్త్రీల సింగిల్స్ ఫైనల్‌లో కుమారి ఎల్. ఉడ్‌బ్రిడ్జి 7-5, 6-4 స్కోరుతో శ్రీమతి ఎస్. ఆర్ మోడీని ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో శ్రీమతి కృష్ణదాస్, అక్బర్ అలీ 6-3, 3-6, 6-3 స్కోరుతో కుమారి ఉడ్‌బ్రిడ్జి, ఉదయకుమార్ లను ఓడించారు.

వివిధ పోటీలలో గెలుపొందినవారికి శ్రీ సభ్ధ దారాఫా బహుమతులు పంచిపెట్టారు.

ఫ్రెంచి టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్

పారిస్, జూన్ 2: ఫ్రెంచి అంతర్జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ ఈరోజు జరగ సమాప్తమైనవి. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో షెరోస్లావాకియా జట్టు జానోరీ స్కీ, శ్రీమతి వీరాపూజెజోవా 6-3, 6-4 స్కోరులో ఎల్. అయాలా (చిలీ), కుమారి ఎడ్డా బూడింగ్ (జర్మనీ)లను ఓడించారు.

ప్రేమ్‌జిత్‌లాల్ విజయం

పర్బిట 5 (పర్షియా), జూన్ 3: భారత జూనియర్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ ప్రేమ్‌జిత్‌లాల్ పర్షియా ఛాంపియన్‌షిప్స్‌తో పాటు నిర్వహిస్తున్న రెండవ తరగతి టూర్నమెంటు సింగిల్స్ ఫైనల్స్‌లో ఈ రోజున ఆస్ట్రేలియా ఆటగాడు టిమ్ కౌథార్న్‌ను ఓడించారు. స్కోరు: 7-5, 6-1.

వింబుకడెన్‌లో జరిగే జూనియర్ టెన్నిస్ టూర్నమెంటులో ప్రేమ్‌జిత్ లాల్ పాల్గొంటారు.

థామస్ కప్ పోటీకి భారత జట్టు ఎన్నిక

న్యూఢిల్లి, జూన్ 3: థామస్ కప్ బాడ్మింటన్ టూర్నమెంటు ఆసియా మండలం మొదటి రౌండులో తాయిలాండ్‌తో పోటీలో పాల్గొనుటకు జూలై 19, 20 తేదీలలో పాల్గొనడానికి భారత దేశం అంగీకరించినది. భారత బాడ్మింటన్ సంఘ థామస్ కప్ ఉపసంఘము, ఎన్నికయిన ఉపసంఘము నిన్న ఇక్కడ సమావేశమై పై విధంగా నిర్ణయించినవి.

భారత జట్టులో ఈ క్రింద నుదహరించిన ఆటగాళ్లు ఉంటారు: టి. ఎన్. నేల్, (కాప్టెన్), ఎస్. వేలేకర్, ఎం. ఎల్. దివాన్, పి. ఎస్. చౌలా, ఆర్. డి. విమావాలా విక్రమ్ కపిల్ స్టాండ్‌బైగా ఉంటారు.

భారత జట్టుకు జూన్ 10 వ తేదీ నుంచి ఒక నెల రోజులపాటు గోరఖ్‌పూర్‌లో శిక్షణ గరపుతారు. శ్రీ పి. ఎల్. ముదన్ శిక్షకుడుగా నియుక్తులు అయ్యారు.

భారతజట్టు బొంబాయి నుంచి జూలై 14 వ తేదీని విమానంలో బాంకాక్‌కు బయలుదేరి వెళ్ళుతారు. బాడ్మింటన్ సంఘ కార్యదర్శి శ్రీ పి. గోప్పు మానేజరుగా వారివెంట వెళ్లుతారు.

రేపల్లెలో క్రికెట్ ఆట

రేపల్లె, జూన్ 1: క్రిందటి ఆదివారం ఇక్కడ జరిగిన క్రికెట్ ఆటలో రేపల్లె విజయక్రికెట్ క్లబ్ జట్టు గుంటూరు అరండల్‌పేట క్రికెట్ క్లబ్ జట్టును ఓడించారు.

స్కోరు వివరాలు: అరండల్‌పేట క్రికెట్ క్లబ్ జట్టు—59 (జి. ఎస్. రామారావు 11 నాట్ అవుట్, ప్రభాకర్ 19 పరుగులకు 4 వికెట్లు, శేంకర్ 18 పరుగులకు 3 వికెట్లు); 7 వికెట్లకు 78 పరుగులు చేసి ఇన్నింగ్సు ముగిసినట్లు (ప్రకటించారు. (వంకటరావు 28, హనుమ 17, ప్రభాకర్ 25 పరుగులకు 3 వికెట్లు, శేంకర్ 17 పరుగులకు 2 వికెట్లు).

విజయ క్రికెట్ క్లబ్ జట్టు: 61 (రమణ 21 నాట్ అవుట్, భాస్కర్ 11, వెంకటరావు 20 పరుగులకు 5 వికెట్లు); 6 వికెట్లకు 46 పరుగులు (శేషగిరి 18 నాట్ అవుట్, జి. ఎస్. రామారావు 6 పరుగులకు 3 వికెట్లు).

(స్వ. వి.)

ఆకాశవాణి

గురువారం, జూన్ 6

హైదరాబాద్

(411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్, 7 తె. వా: 7-15 పి. ఎస్. లక్ష్మి, 7-45 క. వా. 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 ఖయాల్, 8-45 గీత్.

మ॥ 12.30 ఖయాల్, 12-50 మ. వా. 1 మహిళామండలి (మద్రాసు నుంచి రిలే), 1-30 కె. వి. నరసింహశాస్త్రి; 1-45 నాదస్వరం, 1-50 తె. వా.

సా॥ 5-30 గీతావళి 5-45 హిందూస్థానీ సంగీతపాఠం. 6 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సితార్, 6-30 గ్రామసీమ, 7 తె. వా. 7.15 గ్రామసీమ, 7-30 ప్రాచీన సాహిత్య కేంద్రాలు, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 7-50 సితార్, 8 గీతావళి, 8-15 రాగం, తానం, పల్లవి (మద్రాసునుంచి రిలే) 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 గాయక సమ్మేళనం- 10 ఖయాల్, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6.30 సుభోదయం 6.35 ప్రసారవిశేషాలు, 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 పి. ఎస్. లక్ష్మి (హైదరాబాదు నుంచి రిలే) 7 గం॥ సంగీత శిక్షణ, 8 ఆం. వా. 8.15 హిం. వా.

మ॥ 1 మహిళామండలి (మద్రాసు నుంచి రిలే) 1-30 గానసుధ 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 వయోలిన్ యుగళం.

సా॥ 5-30 డి. వెంకటలక్ష్మి తాడేపల్లి 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రాచీన సాహిత్య కేంద్రాలు (హైదరాబాదు నుంచి రిలే) 7-45 ఆకాశవాణి వాద్యబృందం 8 సుగమసంగీత్ 8.15 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుంచి రిలే) 9 ఆం. వా. 9-15 గీతావళి 9-30 ఎస్. జనార్దనరావు 10 వాద్యసంగీతం 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ) (319.1 మీటర్లు)

ఉ॥ 6-50 ప్రాతఃతిం, 6-55 కార్యక్రమ వివరణ, 7 వాద్యసమ్మేళనం 7-15 తె. వా 7-30 రాజ్యలక్ష్మి నారాయణన్.

మ॥ 12-30 వీణ: ఆర్. జయలక్ష్మి, 1 మహిళామండలి, 1 30 గీతమంజరి, 1-40 హిం. వా 1-50 గీతమాలిక, 2 తె. వా 2-10 ఎస్. వంగాధరన్, 2-40 వేణువు 2-50 ఎస్. రాజం.

సా॥ 5 పాశ్చాత్య సంగీతం 5-30 వాదస్వరం: ఎస్. డి. కుప్పస్వామి, 6-05 ప్రాంతీయ వా. 6-15 కె. బి. కాల్లప్ప, 6-45 రాజ్యలక్ష్మి నారాయణన్, 7-15 తె. వా 7-30 తమిళ ప్రసంగం, 7-45 బి. వలె 8 కేరళ ప్రాంతపు జానపద గీతాలు 8-15 రాగం, తానం, పల్లవి: పి. సుందర్యార్, ఎన్. ఎస్. గోపాలకృష్ణన్, ఎన్. బి. నారాయణన్ 9 వాద్యసంగీతం 9-30 బి. వలె 9-45 హిందూస్థానీ సంగీతం 10 శ్రోతలు కోరిన పాటలు 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి) (211.8, 41. 32మీటర్లు)

ఉ॥ 6-50 ఎ వలె, 7. తె. వా. 7-15 ఉదయగానం, 7-30 ఎ వలె, 8. ఆం. వా.

211. 8, 31 28 మీటర్లు)

మ॥ 12. కార్మికుల కార్యక్రమం, 12-30 ఎ వలె, 1. గీతమాలిక, 1-30 ఆం. వా, 1-40 గీతమంజరి, 1-50 తె. వా, 2. సుగమసంగీత్, 2-10 ఎ వలె.

(211.8, 49.30 మీటర్లు)

సా॥ 5. ఎ వలె, 5-50 ప్రాదేశిక ప్రకటనలు, 6. ఆం. వా, 6 05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7. తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రాచీన సాహిత్య కేంద్రాలు (హైదరాబాదు నుంచి రిలే), 7.45 సంధ్యాగానం 8. ఎ వలె, 9. ఆం. వా, 9-15 ఆంధ్ర ప్రసంగం, 9-30 రాగప్రదర్శిని, 9.45 ఎ వలె, 10-30 ప్రసారసమాప్తి.

విదేశాలలో విద్యుచ్ఛక్తియంత్రాల పనితో తర్ఫీదవుతున్న ఆంధ్రుడు

లండన్, జూన్ 3: కాయిలర్ యంత్రాల చేత పనిచేయించడంలో శిక్షణ పొందేందుకు కొలంబో ప్రణాళిక విద్యార్థిగా గత జూన్‌లో విజయవాడ నివాసి శ్రీ టి. కె. శాస్త్రి ఇక్కడికి వచ్చారు. మాంచెస్టర్‌లోని ట్రాఫోర్డ్ పార్కులోని మెట్రోపాలిటన్ వికర్స్ విద్యుచ్ఛక్తి సంస్థలో మరికొందు సంవత్సరాలు అయిన శిక్షణపొంది ఏర్పాటు ఇప్పుడు పరిగింది. ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలినుంచి భారీవిద్యుత్ పామాపల్ ప్రాజెక్టుకు అయినను బదిలీ చేశారు. అంగువల ఈ రెండు సంవత్సరాల శిక్షణ సౌకర్యం అయినకు ఏర్పాటు చేశారు.

'బాటర్‌సతో' కలుపుకొని మూడు పెద్ద విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాలలో కొలంబో విద్యార్థిగా శ్రీ శాస్త్రి శిక్షణ పొందారు. టర్బో జనరేటర్లను గురించికూడా ఆయన నేర్చుకొన్నారు. భారతదేశంలో ఏర్పాటుచేసే భారీ విద్యుత్ పరికరాల కర్మాగారంలో టర్బో జనరేటర్లనుకూడా తయారు చేస్తారు కనుక ఈ శిక్షణ తనకు చాలా ఉపయోగపడిందని శ్రీ శాస్త్రి వివరించారు.

ఎలక్ట్రిక్ మోటార్లను గురించి ట్రాఫోర్డ్ పార్కు వద్ద శ్రీ శాస్త్రి నేర్చుకొంటున్నారు. ఆయన అవసరాలకుతగ్గ ప్రత్యేక శిక్షణ సౌకర్యాన్ని ఏర్పాటుచేశారు.

పుష్కరాలలో బ్రహ్మయజ్ఞం

విజయవాడ, జూన్ 2: శ్రీ విశ్వధర్మ ప్రచారకసంఘంవారు విశ్వశాంతికొరకు కృష్ణానది పుష్కరాల సందర్భంలో విజయవాడలోని శ్రీ కోదండరామస్వామివారి దేవాలయంలో జూన్ 28 నుంచి జూలై 4 వ తేదీ వరకు 12 రోజులు చతుర్వేద స్వాధ్యాయాత్మక యజ్ఞరూప బ్రహ్మయజ్ఞము, కోటి తులసీపూజ జరుపనున్నారు. రోజుకు 10 వేలమంది చొప్పున ఒక లక్షమందికి అన్నదానము, రోజుకు వేయిమంది చొప్పున పది వేలమంది శిసువులకు పాలు పంచిపెట్టడానికి ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీరంగా కంచువిగ్రహం

విజయవాడ, జూన్ 3: శ్రీ ఎస్. బి. రంగా కంచువిగ్రహాన్ని భారతప్రభుత్వ నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ లోగడ ప్రకటించినట్లుగా ఈ నెల 9 వ తేదిని కాక 23 వ తేదిని ఆవిష్కరిస్తారని రంగా కంచువిగ్రహ పంథాధ్యక్షుడు శ్రీ ఎన్. వి. నాయుడు ప్రకటిస్తున్నారు.

చెరుకుపల్లిలో దొంగతనాలు

చెరుకుపల్లి, మే 29: ఈగ్రామంలో దొంగతనాలు అధికమైనవి. నిన్న రాత్రి చెరుకుపల్లి బాపట్ల అనే అమ్మగారింటిలో దొంగలుపడి నిద్రపోతున్న ఒకామె మెడలో బంగారు గొలుసు త్రెంచుకొని పోయారు. అది మూడుకాసుల గొలుసు అని తెలుస్తున్నది.

అదేరాత్రి పూల వీరాస్వామి అనే ఆయనగృహంలో దొంగలు ప్రవేశించి దాదాపు 1,000 రూపాయల విలువ కలిగిన వగలు అపహరించారు.

మే 26 వ తేదిరాత్రి మరొకరి గృహంలో దొంగలుపడి రెండువందల రూపాయల విలువ కలిగిన వగలు ఎత్తుకొనిపోయారు. (స్వ. వి.)

ఆయుర్వేద ప్రవీణపరీక్షా ఫలితాలు

గుంటూరు, మే 31: ఈ ఏడాది మార్చి నెలలో జరిగిన 'ఆయుర్వేద ప్రవీణ' డిప్లామాపరీక్షలో ఈక్రింద నూచించిన సంఖ్యలుకలిగిన అభ్యర్థులు ఉత్తీర్ణులుఅయ్యారని శ్రీ రామమోహన్ ఆయుర్వేద కళాశాల ప్రధానాచార్యులు శ్రీ డి. పరంగాచార్యులు ప్రకటిస్తున్నారు:

127 నుంచి 140 వరకు. మూడు సంవత్సరంపరీక్ష: 50, 51, 53, 55, 56 మాత్రం.

రెండవ సంవత్సరం పరీక్ష: 41 42 44, 45, 46, 47.ఎ.

మొదటి సంవత్సరం పరీక్ష: 26 మాత్రం.

బర్మా బియ్యం

మద్రాసు, జూన్ 2: 7200 టన్నుల బర్మాబియ్యంలో జలపాలక అనే ఆవిరి నౌక 1957 మే 20 తేదినబూర్తుపుడి చేరుకున్నది. ఈ మొత్తం మంతా కేంద్ర నిలవ డిపోకు పంపబడుతుంది.

అగ్నిబాధితులకు సహాయం

ఆళ్ళగడ్డ, మే 31: శిరువల్లి తాలూకా రుద్రవరంగ్రామంలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం ఫలితంగా నిరాశ్రయులుఅయినవారికి రాష్ట్రప్రభుత్వం రొక్కం రూపంగా 1,643 రూపాయలు, 847 రూపాయల విలువకలిగిన సరకులు ఇచ్చి సహాయం చేసినదని ఆ ప్రమాదంలో 85 పూరిళ్లు సరకు రాములు ప్రీతి అయినవి.

చాగలమర్రిలో నిన్న ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని కొన్ని కొట్టాలు తగులబడిపోయినవి. ధాన్యం కొంత నష్టమైనది.

డాక్టర్ చల్లపల్లి మురహరి మృతి

రేపల్లె, మే 30: డాక్టర్ చల్లపల్లి మురహరి ఈ నెల 26 వ తేదీ రాత్రి స్వగృహంలో హృద్రోగంవల్ల ఆకస్మికంగా మృతిచెందారు. వారు ఇప్పటికి 16 సంవత్సరాలుగా ఇక్కడ వైద్యులుగా ఉండి పేదలకు ఉచిత వైద్యసహాయం చేస్తూ ప్రజలమన్ననలు అందుకొన్నారు. (స్వ. వి.)

శ్రీ కోళ్ళపూడి రామకోటి మృతి

బాపట్ల, మే 31: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేసి ఉద్యోగంనుంచి విరమించుకొన్న శ్రీ కోళ్లిపూడి రామకోటి ఈ నెల 29 వ తేదిని స్వగృహంలో రక్తపుపోటువల్ల మృతిచెందారు. వారికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. (స్వ. వి.)

మురికికాలువలో పడి బాలుని మరణం

మార్కాపురం, మే 30: మూడేళ్ళ ప్రాయం ఉన్న ఒక బాలుడు ఈ నెల 28 వ తేదిని ఇక్కడ ఒక పందులూ హోటల్ ప్రక్కనున్న మురికికుంటలో పడి మరణించారు. ఆ బాలుడు వ్యాయవాది శ్రీ ఎం. బి. సుబ్బారావుగారి కుమారుడు.

మార్కాపురం పంచాయితీ ప్రాంతంలో మురికికుంటలోపడి ఇంతవరకు నలుగురు పిల్లలు మరణించారు. మురికికుంటలు పూడ్చి, మురికినీరు పోవడానికి తగు ఏర్పాట్లుచేసి ఇట్టి ప్రమాదాలు సంభవించకుండా నిరోధించమని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో ధరల పెరుగుదల

తాడేపల్లిగూడెం, జూన్ 2: ఆహార ధాన్యాల ధరలు విశేషంగా పెరుగుతున్నవి. పండిన పంట అంతా మార్కెటుకు రాకపోవడం దీనికి కారణం. బొంబాయి, కలకత్తా వ్యాపారస్తులు ధరకు వెనుదియకుండా సరకు కొంటున్నారు. షెడ్యూల్ బ్యాంకు పరపతి సంఘాలవద్ద బుణాలు తీసుకొని, పెద్దభూస్వాములు తమ్మికొలది సరకు విడుదల చేయడంలేదు.

తాడేపల్లిగూడెం కేంద్రం నుంచి మే నెలలో బొంబాయి రాష్ట్రానికి 19,918 మణుగుల బియ్యం, 1,17,179 బియ్యము ఎగుమతి అయినవి.

ఈ వారం ఇక్కడి మార్కెటులో ఉన్న ఎగుమతి ధరలు ఇవి:

పచ్చిబియ్యం 164 పౌన్లు బస్తాసంచితో		
అక్కుల్లు	రు. 41-50	42-00
కృష్ణకోటుకలు	44-50	45-00
సన్నకృష్ణకోటుకలు	46-00	
ఉప్పుడు బియ్యం:		
గరికసన్నాలు	38-25	
నల్లార్లు (దాళవా)	37-00	
స్థానికంగా ధరలు:		
ధాన్యం 166 పౌన్లు బస్తా:		
అక్కుల్లు	27-00	27-25
కృష్ణకోటుకలు	28-50	
సన్నకృష్ణకోటుకలు	29-00	
పచ్చిబియ్యం 164 పౌన్లు బస్తా:		
అక్కుల్లు	రు. 41-00	
బియ్యం నూకలు 164 పౌన్లు బస్తా:		32-00

(స్వ. వి.)

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 4:

బంగారు వండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 72.25

పేట్లాబంగారం తులం రు. 107.75

మూసా బంగారం తులం రు. 106.25

సీమవండి తులం 100 కి రెడి 187.00

చిల్లర ధర రు. 1.94

వెండి శనగ

(రేటు పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు మెషిన్ సేల్సుటాక్సుతో సహా డిసెంబరు రు. 156-160

వేరుశెనగనూనె ఎక్సుపెల్లర్ బిలో % పౌ.) రెడి చిల్లర ధర 880.00

50 కేంకోయనూనె (87½ పౌనులు సేల్సుటాక్సు అదనం,

అంబుమార్కు రు. 80.00

ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా 81.00

రాలా రు. 80.50

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ.) రు. 360

పంచదార

సేలం లోటస్ శ్వాన్ (37½ పౌ) 28.00

ప్యాసిస్ (2 అందరు) 108 76

న్యూయార్క్ దూది

అక్టోబరు వాయిదా ధరలు

న్యూయార్క్, జూన్ 31: న్యూయార్క్, కొలన్ మార్కెట్ ధరలు పెడి విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభ ధర	84.30
నేటి ముగింపు ధర	84.50

నేడే చూడండి!
అంజలి పిక్చర్స్ వారి
సువర్ణసుందరి
దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

పూవు విరా అదృష్టం చెప్పగలదు
నీ భవిష్యత్తులో ఏమి జరుగుతుందో, నీ వర్తమానం గురించిన్ని నీవు తెలుసుకొన కోరితే ఒక పోస్టుకార్డు పైన నీవు యిచ్చిన ఒక పుష్పము చేరుస్తూ, నీవు పుట్టిన తేదీ, నీవి వివరములన్నూ, నీకిష్టమైన చిరునామాయన్నూ కంటె నే ప్రాసి పంపుము.
జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కోరు ప్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును, నీ ఉద్యోగం విషయంలో నుంచి కెడ్డెలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీలాభము, సంతానము నిధిని కేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలువానిని గురించి స్పష్టముగా తూచారీగా ప్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) గుప్త గ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపుడు చేయడమగును. వివరములు మా పూర్తిపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగానుండనియెడల సైకము వాపసు చేయబడును. ఒక సారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.
Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (PA-13) JULLUNDUR CITY.



Printed and Published for Jageswara Rao Estates (priv. Ltd. by S. Radha Krishna at the Andhra Patrika Press, Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.